17వ వసంతంలోకి
సూర్య
దినపత్రిక
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 09 ఫిబ్రవరి 2024 | పేజీలు 12

ద్విచక్ర వాహనాలు సులువుగా చోరీ చేసే

# నలుగురు దొంగలు పట్టివేత

- 24 ద్విచక్ర వాహనాలు, ట్రాలీతో కూడిన ట్రాక్టర్
- వీటి విలువ రూ. 21 లక్షలు
- వీరిని వేర్వేరుగా అరెస్టు చేసిన అనంతపురం సిసిఎస్, టూటౌన్ పోలీసులు...కళ్యాణదుర్గం అర్బన్ పోలీసులు
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మీడియాకు వివరాలు వెల్లడించారు.




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

నేపథ్యం : ప్రస్తుతం అరెస్టయిన ముగ్గురు నిందితులు మరియు ఇద్దరు మైనర్లు మంచి స్నేహితులు. ఈ ఐదుగురు కలసి ఇతర ప్రాంతాలతో పాటు స్థానిక ఆర్టీసీ బస్టాండు, జిల్లా సర్వజన ఆసుపత్రి, తదితర రద్దీ ప్రాంతాలకు వెళ్లడం... అక్కడ పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తారు. ద్విచక్ర వాహనం పార్క్ చేసిన వ్యక్తిని

మిగతా 02 ▸▸



పారిశ్రామికవేత్తలను

# అన్ని రకాలుగా ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకోసం పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహిం చిన 47వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలకు ప్రోత్సహం అందించాలన్నారు. పారిశ్రామికవాడల్లో పరిశ్రమలకు కేటాయిం చిన స్థలాల్లో పరిశ్రమలు నేలకొల్పేలా చర్యలు తీసుకోవా లని, ప్రతి నెలా రాప్తాడులో స్థాపించబడే యూనిట్ల ప్రగతి నివేదికను సమర్పించాలని ఏపీఐఐసి జోనల్ మేనేజర్ని ఆదేశించారు.

మిగతా 3లో

ఉద్యోగం పోయినా మారని

# వక్ర '104 వీర' లీలలు..!




- రూ.30వేలు ఇస్తే ఎవరికైనా సర్టిఫికెట్లు
- నమ్మించి నయవంచన చేయడంలో దిట్ట...
- నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశ కార్యకర్తలు, అమాయక పిల్లలే టార్గెట్...
- మోసగాడి పై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు మీనవేషాలు
- న్యాయం కోసం బాధితుల ఎదురుచూపులు

మోసం... అవినీతి...ధగ...ధగ అక్రమాలు చాంతాడంత పక్కా అవినీతి ఆధారాలతో ఉద్యోగం పోయింది. అయినా ఆ వక్ర "104 వీర " లీలల్లో మాత్రం మార్పు రాలేదట. అవినీతి ఎంగిలి మెతుకులు తినే ఆ కొందరు ఉన్నతాధికారుల కారణంగా మళ్లీ తన అకృత్యాలకు అడ్డాగా సర్వజన ఆస్పత్రిని మార్చుకున్నాడట ఈ తీసివేయబడిన ఆ 104 సాధారణ డేటా ఎంట్రీ ఆపరేటర్. ఈయనది లోపలికి చిరు ఉద్యోగమైనా బయటకు మాత్రం కోటీశ్వరుడుగా కలరింగ్ ఇస్తుండేవాడట.

అనంతపురం, మేజర్ న్యూస్:

తాను అతిపెద్ద ధనవంతుడనీ చెప్పుకుంటూ ఎంతటి వారినైనా మోసం చేయడంలో ఇతడు మహా ఘనుడుగా పేరు సంపాదించుకున్నాడని తెలిసింది. ఇతని మాయలో పడి మోసపోయామని చెబుతున్న వారి సంఖ్య కంటే చెప్పుకోలేక లోలోపల బాధపడుతున్న వారి సంఖ్య అత్యధికం. ఎవరికి బయటికి చెప్పుకోలేక నరక యాతన అనుభవిస్తున్న బాధితుల కుటుంబాలు ఎన్నో బజారుపాలవుతున్నాయి.

03 పేజీలో

క్లెయిమ్స్ ఏవైనా జిల్లా ఎన్నికల అధికారి

# అనుమతితోనే తొలగింపులు

03

## తుది ఓటరు జాబితా తర్వాత 30వేల దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్: నూతనంగా ఏర్పడిన శ్రీ సత్య సాయి జిల్లాలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు కలిసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు రాజకీయ పార్టీ ప్రతినిధులతో పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలోఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ అంశంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఎన్నికలకు అందరి సహకారం ఉండాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను, నిబంధనలను తూచా పాటించి నిష్పక్షపాత పారదర్శకంగా ఎన్నికల నిర్వహించడంలో కలిసి ముందుకు సాగుదాం అన్నారు.

రెండు రోజులుగా పరారీలో...

జల్లెడ పట్టేలా వెతుకులాటలో ఐటీ

డిక్కి డిక్కీ..

# దౌడ్ దౌడ్ !!



- రక్షకభటుల కార్యాలయల చుట్టూ క్యూ కడుతున్న బాధితులు..
- ఇప్పటికే తాడిపత్రికి చెందిన బాధితులు కదిరిలో మకాం...

04

తాజాగా అనంతపురానికి చెందిన ఇరువురి వద్ద రూ.2కోట్లపైగా వసూలు ?

- ఆంధ్రా,కర్నాటక, తమిళనాడులోను కుప్పలుగా బాధితులు
- వెనకేసుకొచ్చి అడ్డంగా ఇరుక్కుపోతున్న ప్రజాప్రతినిధులు?
- పార్టీ నుండి సస్పెన్షన్కు హైకమాండ్కు వినతి
- ' మేజర్ న్యూస్' వరుస కథనాలతో డిక్కీ బండారం బట్ట బయలు

అనంతపురం, మేజర్న్యూస్ :

నాడు తినేకి తిండి లేదు.. ఊరంతా తిరిగేకి పాదాలకు పాదరక్షలు లేవు. ఎవరో ఉత్తములు, ఆ గ్రామ పెద్దలు ఇచ్చిన కాసింత సొమ్ముతో మొదట్లో పాల వ్యాపారం మొదలుపెట్టాడు. వృత్తిపరంగా సమాజంలో మంచిదే అయిన ఆశించిన సొమ్ము రాలేదట.. ధగ,మోసాలకు అలవాటు పడి మాయల మరాఠీ గా పేరు సంపాదించాడు. ఎవరు ఊహించని విధంగా రూ.కోట్లకు పడగలెత్తాడు. సాధారణంగా కొందరు పెద్ద పెద్ద ఉద్యోగస్తులు దారితప్పి కోట్లకు పడగెత్తడం చూస్తుంటాం...

## ప్రధానోపాధ్యాయులు అకౌంట్ టెస్టుకు దరఖాస్తు చేసుకోండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : విద్యాశాఖ డిజీఈ ఏపీ-2024 ప్రధానోపాధ్యాయుల అకౌంటెంట్ టెస్ట్ (పేపర్ 1,2) కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో అప్లోడ్ చేయడానికి వెబ్ లింకు హెచ్ టి టి పి //: డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ బీఎస్ఈ. ఏపీ. జిఓవి.ఇన్ లో ఈనెల 8 నుండి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫీజు వివరాలు అభ్యర్థుల వెబ్సైట్లో దరఖాస్తు సమర్పించడం, పరీక్షలు గేట్వే పద్ధతి ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. పరీక్ష రుసుము రెండు పేపర్లకు రూ. 150 రూపాయలు చెల్లించాలన్నారు. ఒక పేపర్ కు రూ.100 చెల్లించాలన్నారు. చివరి తేదీ ఈ నెల 17వ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆలస్య రుసుము రూ 60 ల ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నమోదు చేసిన అప్లికేషన్ ను ఈనెల 23లోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన



**గుత్తి, మేజర్ న్యూస్** : పట్టణంలోని యమ్.యస్ జూనియర్ కాళాశాల లోసక్షమ్ సంస్థ జిల్లా కమిటీ బిజేపీ జిల్లా కార్యదర్శి అకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లబించింది. కడప నగరంలో లో పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో అయా ప్రాంతాలనుండి వచ్చిన సూమారు 200మందికి వైద్య నిపుణులు కంటి పరీక్షలు చేశారు. అందులో 80మందికి కంటి ఆపరేషన్ అవసరం కావడంతో వారిని ఆసుపత్రికి వారే ఉచిత రవాణా, భోజనం, వసతి, ఆపరేషన్ చేయిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట విజయబాస్కర్, అకుల రమణ, సతీష్ కుమార్తో తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని హిజ్రా మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని రైల్వేస్టేషన్లో రైలు ఢీకొని గుర్తు తెలియని హిజ్రా గురువారం తెల్లవారు జామున మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తెల్లవారుజామున రైల్వేస్టేషన్లోని రెండవ నెంబర్ ప్లాట్ఫారం దాటుతున్న సమయంలో ఒక్కసారిగా వేగంగా వచ్చిన రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. రైలు వేగంగా ఢీకొనడంతో హిజ్రా తలకు తీవ్ర గాయాలయి గుర్తుపట్టలేని పరిస్థితి నెలకొంది. గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని రైల్వే పోలీసులు నిశితంగా పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు కానీ ఆనవాళ్లు కానీ లేకపోవడంతో గుర్తుతెలియని హిజ్రా మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని కలిసిన ఆల్ మేవా



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : ఉమ్మడి అనంతపురం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా ఇటీవల కాలంలో పదవి బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి ని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా) ప్రతినిధులు గురువారం ఉదయం అనంతపురం లోని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ షావలి ప్రధాన కార్యదర్శి ఫరూక్, సహా అధ్యక్షులు ఫక్రుద్దిన్, ఎడి రసూల్, అమీర్, ఎక్బాల్, అన్వర్ తదితరులు మైనార్టీ సంక్షేమ అధికారిని శాలువాను కప్పి, పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్లిం, మైనార్టీ క్రిస్టియన్లకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ సమాజాభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయాలని మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తగినంతగా సంపూర్ణ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఆల్ మేవా ప్రతినిధులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మైనార్టీలకు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న జగనన్న వసతి దీవెన,జగనన్న విద్యా దీవెన పథకం ను సమర్థవంతంగా అమలు చేయుటకు చర్యలు చేపట్టాలని, 15 సూత్రాల పథకాన్ని అమలు చేయాలని, మైనార్టీ హాస్టళ్ళ పనితీరుపై దృష్టిని సారించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆల్ మేవా నాయకులు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని కోరారు.

## శివ స్వాములకు భిక్ష ఏర్పాటు



**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామంలో వెలిసిన గౌరీ శంకరాల యంలో ఉదయం నుంచి ఆలయంలో అభిషేకార్చనలు అనంతరం గురువారం ఆలయం వద్దనే రుద్రయ్య ఏర్పాటు చేశారు. శివ స్వాములకు మధ్యాహ్నం, రాత్రికి అల్పాహారం కూడా ఆయన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు మధు, సోమశేఖర్, రంగా, రమేషు తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత పరిశుభ్రతపై బడి పిల్లల్లో

# అవగాహన పెంచాలి

### రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో బడి పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల వారిలో అవగాహన పెంచాలని వైద్యాధికారి డాక్టర్ పావని ఆశా కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో గురువారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేడు ( 9 ఫిబ్రవరి ) నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆశాలకు పలు సూచనలు చేశారు. ప్రతి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో 1 నుంచి 18ఏళ్ల పిల్లలకు నేడు నులిపురుగుల నిర్మూలనకు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి విద్యార్థికి పంపిణీ చేయడం తమ వంతు బాధ్యతగా చేపట్టాలని తెలిపారు. నేడు ప్రభుత్వ, ప్రవేట్ బడులు, అంగన్వాడి కేంద్రాలకు గైర్హాజరు అయిన బడి పిల్లలకు 2024 ఫిబ్రవరి 16న ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. నులిపురుగుల నివారణతో పిల్లల్లో రక్తహీనత నిర్మూలించబడి వారిలో శారీరక మానసిక వికాసం పెంపొందింప బడుతుందని చెప్పారు. చేతుల పరిశుభ్రత, గోర్లు కత్తిరించుకోవడం, మరుగుదొడ్ల వినియోగం తదితర విషయాల పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ పావని ఆశాలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేశులు, సి ఓ భగవాన్ దాస్, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

### జగనన్నని దించడానికి

# ఏపీ నిరుద్యోగులు సిద్ధం



**రాయదుర్గం టౌన్ న్యూస్** : డి ఎస్ సి టెట్ ఫీజులను తగ్గించాలని నోటిఫికేషన్ ప్రాతులను బస్టాండ్ ఆవరణంలో ఏఐవైఎఫ్ నాయకులు గురువారం దహనం చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ మాట్లాడుతూరాష్ట్రము లో ప్రతిపక్షంలో ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు దాదాపు తన అధికారంలోకి వస్తే 23 వేలతో ఉద్యోగాలు భర్తీ చేస్తాను మెగా డీఎస్సీ ప్రకటిస్తానని నిరుద్యోగులకు ఆశ చూపి 15లక్ష మంది నిరుద్యోగుల ఓట్లతో 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారన్నారు. కానీ గడిచిన ఈ నాలుగున్నర ఏళ్లలో మెగా డీఎస్సీనీ ప్రకటించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో రెండు నెలల్లో ఎన్నికలు ఉండగా 15 లక్షల మంది ఉన్నటువంటి నిరుద్యోగులకు కేవలం 6వేల 100 పోస్టులు ఎందుకు ఇచ్చారో నిన్నటి రోజున వదిలిన నోటిఫికేషన్ లో అర్థమవుతుంది నా ఎస్టీ నా బిసి అనేటువంటి జగన్మోహన్ రెడ్డి గారు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉద్యోగాలకు కేటగిరీలు ప్రకారం ఫీజులు నియమించేవారు కానీ ఈ 2024 టెట్ లో మాత్రం అన్ని క్యాటగిరీల నిరుద్యోగులకు 500 నుంచి 750రూ వరకు పెంచి రానున్న ఎన్నికలకు ఎగ్జామ్ పేరుతో వసూళ్ళ కార్యక్రమం చేపట్టారన్నారు. అదనంగా 250 రూపాయలు ఫీజులు పెంచడాని వ్యతిరేకిస్తున్నాం క్యాటగిరీల ప్రకారం నిరుద్యోగులకు ఫీజులను నిర్ణయించేలాగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యవర్గ సభ్యులు యోగేంద్ర నాయకులు రాజు ,సునీల్, మన్సూర్ వెంకి,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

### బైబిల్ క్విజ్ విజేతలకు బహుమతులు ప్రదానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : జిల్లా పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ 44వ సర్వసభ్య సమావేశం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ఏసు కృపా మందిరంలో జిల్లా అధ్యక్షులు రెవ. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. రెవ.పి. మార్క్ ప్రార్థన తో ప్రారంభమైంది. జాయింట్ సెక్రెటరీ పాస్టర్ మనష్షే . సభ్యులైన దైవజనులు పాటలు పాడి దేవుని స్తుతించారు. పాస్టర్ .కె. జీవన్ బాబు ఆరాధన జరిగించగా ముఖ్య ప్రసంగీకులు: రెవ. డాక్టర్. కె. నరేష్ బాబు , బైబిల్ టీచర్, ఇడుపులపాయ, వై. ఎస్. ఆర్. డిస్ట్రిక్ట్.తిమోతిలు బోధించారు. యేసు కృపా మందిరం ఆధ్వర్యంలో జనవరి 15 న నిర్వహించిన బైబిల్ క్విజ్ 2024 విజేతలకు ముఖ్య ప్రసంగీకులు రెవ. డాక్టర్. కె. నరేష్ బాబు మొదటి బహుమతి, దేశి రాజేంద్ర హైదరాబాద్ కు 30, 000, గౌరవ సలహాదారులు రెవరెండ్ వీరేష్ రెండవ బహుమతి మనోజ్ కుమార్, వరంగల్ కు 15,000, గౌరవ సలహాదారులు చల్లా కిషోర్ చౌదరి, మూడవ బహుమతి ఆశ్రిత మేరీ, అనంతపురంకు 7500అసోసియేషన్ తరపున అందజేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు. పాస్టర్. పి. మార్క్ , కార్యదర్శి పాస్టర్.జి.ఆర్.ఆనంద్, జాయింట్ కార్యదర్శి రెవ.వి. మనష్షే ,ట్రెజరర్. పాస్టర్ .కె. జీవన్ బాబు, సభ్యులు పాస్టర్. ఎం.రూఫస్, గౌరవ సలహాదారులు చల్లా కిషోర్ చౌదరి, రెవ.వీరేష్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులను శాలువాతో, మోమెంటో తో సత్కరించారు. పాస్టర్. పాస్టర్ మనష్షే గారి ప్రార్థన, పాస్టర్ వీరేష్ ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించారు.

## ద్విచక్ర వాహనాలు సులువుగా చోరీ చేసే నలుగురు దొంగలు పట్టివేత

మొదటి పేజీ తరువాయి



అనుసరించడం, చుట్టూ పరిస్థితులను పరిశీలించడం, అనువైన సమయంలో నకిలీ తాళాల సహాయంతో ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్తారు. ఇలా దొంగలించిన వాహనాలను నరేష్ తక్కువ ధరకే విక్రయించి వచ్చిన సొమ్మును అందరూ జల్సాలకు వినియోగించారు. గత ఏడాదిన్నర కాలంలో అనంతపురం 2 టౌన్ , 3 టౌన్, తాడిపత్రి, ధర్మవరం, బత్తలపల్లి, కర్నాటక రాష్ట్రం బళ్లారి, సింధనూరు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేశారు. వీటితో పాటు నాలుగు రోజుల కిందట నల్లచెర్వు మండల కేంద్రంలో ట్రాలీతో కూడిన ట్రాక్టర్ ను దొంగలించి కళ్యాణదుర్గంలో తక్కువ ధరకే విక్రయించారు. వాహనాల దొంగతనాల కోసం ఎక్కడికి వెళ్లాలనుకున్నా వీరు అద్దె కారును ఉపయోగించారు.

**అరెస్టు** : జిల్లాలో దొంగలపై నిఘా వేయాలని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం సిసిఎస్, టూటౌన్ సి.ఐ లు ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, జనార్ధన్, క్రాంతికుమార్ ... ఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ బయ్యన్న, శ్రీనివాస్, తిరుమలేష్, కానిస్టేబుళ్లు రంజిత్, శ్రీధర్ ఫణి, వన్నూరు, దాస్ , ఆసిఫ్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ ఈ పోలీసు బృందాలను అభినందించారు. కళ్యాణదుర్గం అర్బన్ పోలీసు వారు అరెస్టు, చేసిన నిందితుడు పోతుల జాన్, వయస్సు 28 సం., చంద్రబాబునగర్, రుద్రంపేట, అనంతపురం., అనంతపురము బైపాస్ రోడ్డులోని మారుతి వేబ్రిడ్జి వద్ద ఈ నిందితుడిని అరెస్టు చేశారు. సి.ఐ హరినాథ్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ప్రజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఉరవకొండ రోడ్డు నందు రోడ్డుపైనే తోపుడు బండ్లు, ఆటోలు నిలపడం వలన ద్విచక్ర వాహనదారులు, పాదచారులు వెళ్లాలని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. దాదాపు 40 అడుగుల రోడ్డు తోపుడు బండ్లు వలన ఆటోలు నిలపడం వలన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరింది అంటే చాలు ఐదు నిమిషాలు ట్రాఫిక్ జామ్ కావాల్సిందే. ఆటోలైతేనేమీ రోడ్డుపైనే పెట్టి పోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తోపుడు బండ్లు రోడ్డుపై లేకుండా. ఆటోలు ట్రాఫిక్కు గల రోడ్డుపై నిలబడకుండా దూర ప్రాంతాలలో నిలబెట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

# అంకెల్లో సంక్షేమం.. ఊహల్లో అభివృద్ధి

- బుగ్గన బడ్జెట్ చూస్తే ఎవరైనా ఇదే చెబుతారు
- ఎన్నికల ముందు కూడా మోసపూరిత బడ్జెట్టేనా
- మీకు ఎప్పటికీ ఇదే చివరి బడ్జెట్
- ఏపీ బడ్జెట్ పై పరిటాల శ్రీరామ్ ఘాటు వ్యాఖ్యలు



**ధర్మవరం మేజర్స్ న్యూస్ :** ఏపీ బడ్జెట్ చూస్తే... అంకెల్లో సంక్షేమం ఊహల్లో అభివృద్ధి కనిపిస్తోం దనని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ వ్యాఖ్యానించారు. బుధవారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్ ఎన్నికల స్టంట్గా ఉందన్నారు. అనంతపురంలోని తన నివాసంలో పరిటాలశ్రీరామ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.. వైసీపీ ఎన్నికల ప్రచారం కోసం బడ్జెట్ ప్రవేశపెట్టినట్టు ఉందన్నారు. అప్పులుచేసి డబ్బు పంచితే అది పేదరిక నిర్మూలన అవుతుందా అనిప్రశ్నించారు. మీ హయాంలో పేదరికం తగ్గిందన్నది నిజమైతే ఎంతమంది పేదరికం నుంచి మద్యతరగతి స్థాయికి వచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు ఓ వైపు పరిశ్రమలు రాక మరోవైపు వలసలు కొనసాగుతుంటే అంతా అద్భుతంగా ఉన్నట్లు బుగ్గన చెప్పుకుంటున్నారని విమర్శించారు. అబివృద్ధి గురించి చెబుతున్న జగన్ సర్కార్ రాష్ట్రంలో కనీసం రోడ్లు కూడా వేయలేని దుస్థితిలో ఉందన్నారు. ఓటాన్ అకౌండ్ బడెట్లో అసలు జిల్లాకు ఎంత కేటాయించారన్నది స్పష్టత రాలేదన్నారు. హంద్రీనీవాతో పాటు హెచ్ఎల్సీ కాలువల గురించి ప్రస్తావనే లేదన్నారు. మరోవైపు రైతులకు స్వాం తనకల్గించేలా ఈ బడ్జెట్లో ఒక అంశం లేదన్నారు. ఉమ్మడి అనంతలో కరువు కోరల్లో ఉంటే సాయం చేస్తామన్న ప్రకటన కూడా చేయకపోవడం బాదాకరమన్నారు. సంక్షేమం పథకాల గురించితప్ప అభివృద్ధి గురించి బడ్జెట్లో ఏమీలేదన్నారు. డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లుగా చెప్పిన సర్కార్ సామాన్యులపై విద్యుత్ రూపంలో ఇప్పటికే వేల కోట్లు రుపాయిలు బారం మోపిందన్నారు.సగటు వ్యక్తి విద్యుత్చార్జీల భారాన్ని మోయలేకపోతున్నారన్నారు. మద్యపాననిషేదం అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పుడు అదే మద్యం ధర ద్వారా వచ్చే ఆదాయంతోనే సర్కార్ను నడుపుతున్నారని విమర్శించారు. పైగా నాసిరకం మద్యంతో 30వేల మందిని పొట్టనపెట్టుకున్నారన్నారు. ఆరోగ్యశ్రీ మా మానస పుత్రిక అని చెప్పుకుంటే ఈ పథకం కింద ఉన్న బకాయిల సంగతేంటో చెప్పలేదన్నారు. ఇలా అన్ని వర్గాలను మభ్యపెడుతూ మరోసారి మోసానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే ప్రజలు ఈ బడ్జెట్తో పాటుప్రభుత్వాన్ని నమ్మలేద్నారు.ఇదే చివరి బడ్జెట్ అవుతుందని పరిటాలశ్రీరామ్ వ్యాఖ్యానించారు.

# ఉద్యోగం పోయినా మారని వక్ర '104 వీర" లీలలు..!

మొదటి పేజీ తరువాయి

**దారుణాలు అన్నీ ఇన్నీ కాదు..**



నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, అమాయక పిల్లలే టార్గెట్, ఇతగాడు గతంలో కురుకుంటలో 104లో పనిచేస్తున్న సమయంలో చేసిన దారుణాలు అన్నీ ఇన్ని కాదు. అవినీతి, అక్రమాలు, ధగ, మోసాలకు పాల్పడుతూ వీర లెవల్లో అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఈయన పై ఫిర్యాదులు అధికంగా రావడంతో ఆ ప్రాంతం నుండి తొలగించారు. అయితే ఏమైనా అతనిలో మార్పు వస్తుందా అని అనుకుంటే సర్వజన ఆసుపత్రి కి చేరుకున్న ఇతగాడు ఇక్కడ తిష్ట వేసి తన అడ్డపు పనులకు అనంతపురం సర్వజన ఆస్పత్రి కేంద్రంగా మార్చుకుని మాటల్లో చెప్పలేని వ్యవహారాలు సాగిస్తున్నాడట. పెళ్లి చేసుకుంటానని ఎందరినో అమాయకపు ఆడపడుచులను మోసం చేసిన ఉదంతాలున్నాయి. నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, అమాయక పిల్లలే ఇతని టార్గెట్ గా మార్చుకొని అడ్డమైన పనులు చేస్తున్నాడు. పేరుకు మాత్రం 104 ( తొలగించబడిన) డేటా ఆపరేటర్ అయినా... కోటీశ్వరుడుగా కలరింగ్ ఇస్తూ నేటికీ అమాయకపు అమ్మాయిలను మోసం చేస్తున్నాడనీ ఆసుపత్రి విశ్వసనీయ వర్గాల సమాచారం. బయటపడ్డ బాధితుల జాబితా ఇప్పటికే 15కు చేరింది. ఓవైపు అమ్మాయిలను మోసం చేస్తూనే.. మరోవైపు సర్వజన ఆస్పత్రిలో ఏం చేయాలన్నా ఓ రేటు నిర్దేశిస్తున్నాడట. రూ.30వేలు ఇస్తే సదరం సర్టిఫికెట్లు ఇప్పిస్తాడట. ఒకటి కాదు రెండు కాదు మాయమాటలతో ఏమైనా చేయగల సమర్థుడిగా ఈ డేటా ఎంట్రీ ఆపరేటర్ వీరప్రసాద్ ( తొలగించబడిన) విర్రవీగుతున్నాడని తెలిసింది. ఇవేమీ అధికారులకు తెలియదా అంటే అన్నీ తెలుసట .. అయినా అతగాడు ఇచ్చే ముడుపులకు వారంతా జీ హుజూర్ అనేలా వ్యవహరిస్తూ ఏమీ తెలియనట్లు నటిస్తున్నారని తెలిసింది. దీంతో ఎందరో బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని ఏ విధంగా తెలియజేయాలో, ఎవరికి తెలియజేయాలో అర్థం కాక నరకయాతన అనుభవిస్తున్నారని తెలిసింది. ఇప్పటికైనా సదరు ఉన్నతాధికారులు బాధితుల పక్షాన నిలిచి మహా మాయగాడైన వీర ప్రసాద్ భరతం పట్టాలని ఆకాంక్షిస్తున్నారు అతని బాధితులు. చూడాలి మరి అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో..? మరో వచ్చే కథనంలో ఇతగాడి మోసాలు బాధితులతో కూడిన సమగ్ర సమాచారాన్ని మరో కథనంలో పాఠకుల ముందుకు మీ మేజర్ న్యూస్.

# పట్టణంలో స్తంభించిన తాగునీటి సరఫరాపై... తెదేపా కన్నెర్ర

## ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద తెదేపా ఆందోళన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో గత రెండు వారాల కాలంగా తాగునీటి సరఫరా స్తంభించి పోవడంతో ప్రజలు తాగునీటి అవసరాల కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు పట్టడం లేదని తెదేపా నాయకులు, కార్యకర్తలు కన్నెర్ర చేశారు. తాగునీటి సరఫరా కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి, సత్వరమే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అంతకమునుపు పార్టీ కార్యాలయం నుంచి ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. కార్యాలయాన్ని ముట్టడించి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులపై అధికారులను నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో రోజు మార్చి రోజు తాగునీటి సరఫరా జరిగేదని గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వ పాలనలో 15 రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తే ప్రజల తాగునీటి ఇబ్బందులు ఎలా పరిష్కరిస్తారని మండిపడ్డారు. తాగునీటి సరఫరా కార్మికుల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ జవహర్ కుమార్, స్థానిక అధికారులను నిలదీశారు. కార్మికులు తమ వేతనాలు చెల్లించాలని 15 రోజులుగా సమ్మె చేస్తుంటే వారి సమస్యలు నెరవేర్చకుండా వారి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం ఏమిటని ఆక్రోశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ హరి జవహర్ మాట్లాడుతూ కార్మికుల వేతన బకాయిలు తక్షణమే తమ ఖాతాలకు జమ చేస్తున్నామని, నేటి నుంచి పట్టణంలో తాగునీటి సరఫరా కొనసాగిస్తామని ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. దీంతో తేదేపా నాయకులు తమ ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లెయిమ్స్ ఏవైనా జిల్లా ఎన్నికల అధికారి అనుమతితోనే తొలగింపులు

మొదటి పేజీ తరువాయి

తుది ఓటర్ జాబితా ప్రచురణ అనంతరం సుమారు 30 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటన్నింటినీ త్వరగా పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలని నియోజకవర్గ ఈఆర్వోలను ఆదేశించడం జరిగిందన్నారు. చేర్పులు, తొలగింపులు, సవరణలతో ఓటరు జాబితాను స్వచ్ఛీకరించడంలో జిల్లా యంత్రాంగం మొత్తం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తమ దృష్టికి తీసుకురండి,సత్యమైన, వాస్తవ సమాచారంతో ఏవైనా కంప్లైంట్స్ ఉంటే వ్రాతపూర్వకంగా ఇవ్వండి,క్లెయిమ్స్ ఏవైనా తొలగించాలంటే కచ్చితంగా జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుని వెళ్లి వారి అనుమతితోనే తొలగించడం జరుగుతుందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని, ఫారం 6,7,8 పారదర్శకంగా విచారణ చేపడుతున్నామని తెలిపారు.సమస్యాత్మక కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్, అదనపు బలగాలు ఉంటాయి. ఈసారి ప్రతి సమస్యత్మక పోలింగ్ కేంద్రంలో జరిగే పోలింగ్ సరళిని సీసీ కెమెరా వెబ్ కాస్టింగ్ విధానంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్వయంగా పర్యవేక్షణ చేస్తుందన్నారు. జిల్లాలో ఇంకా ఓటర్లుగా నమోదు కాని వారు, 18-19 సంవత్సరాల యువత ఫామ్ 6 లో ఓటరు నమోదుకు నేరుగా లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల సమర్పించుచున్నారని తెలిపారు. తుది జాబితా ప్రచురణ అనంతరం ఒకే ప్రాంతం నుంచి ఎక్కువ తొలగింపులు వస్తున్నాయని, ఒకే వ్యక్తి పేరుతో రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాగే డూప్లికేట్, డబుల్ ఓట్లు ఉన్నాయని వాటన్నిటిని సరి చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. అలాంటి వాటిపై స్పష్టమైన ఆధారాలతో రాత మూలకంగా అందజేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని సరి చేయడానికి తప్పనిసరిగా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, జిల్లాలో కౌంటింగ్ కేంద్రాలు రెండు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోరంట్ల మాంటిసోరి హై స్కూల్ నందు పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని,మరొకటి లేపాక్షి లోని చోళ సముద్రం సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు హిందూ పురం, మడకశిర, పెనుగొండ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు, ధర్మవరం మార్కెట్ యార్డ్ నందు ఈవీఎంలు, వివి ప్యాడ్స్ భద్రపరచడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈవీఎంలు ధర్మవరం మార్కెట్ యార్డ్ నుంచి ఇతర నియోజకవర్గాలకు పంపిణీ చేయనప్పుడు ప్రత్యేక బందోబస్తు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు వెలిబుచ్చిన సందేహాలకు కలెక్టరు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, కలెక్టర్ కార్యాలయం ఎన్నికల విభాగం డిప్యూటీ తాహసిల్దార్ మైన వుద్దీన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్, సిపిఎం టౌన్ కన్వీనర్ పి గంగాధర్, టిడిపి ప్రతినిధి ఎం మనోహర్, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి పి రాజారెడ్డి, బిజెపి పార్టీ ప్రతినిధి ఎస్ రామాంజనేయులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతి నిధి పి గంగాద్రి, జనసేన పార్టీ ప్రతినిధి అబ్దుల్ ఖాదర్, పాల్గొన్నారు

# పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీలో 9 యూనిట్లకు గాను రూ.83.69 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. 2020-23 ఇండస్ట్రియల్ పాలసీలో 8 యూనిట్లకు గాను రూ.69.78 లక్షలు మరియు జగనన్న బడుగు వికాసము క్రింద 1 యూనిట్ కు రూ.12.79 లక్షల రూపాయలు సబ్సిడి మంజూరుకు ఆమోదించారు.సింగల్ విండో పోర్టల్ లో నవంబర్, 2023, డిసెంబర్, 2023 మరియు జనవరి 2024 నెలల్లో 75 దరఖాస్తులు రాగా, అందులో 58 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించబడినవి, మిగిలిగిన 17 దరఖాస్తులను గడువులోగా ఆమోదించాలి అని ఎపిపిసీబి మరియు ఫ్యాక్టరీస్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పీఎంఈజిపికి సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,037 దరఖాస్తులను వివిధ బ్యాంకులకు పంపించగా, నిర్దేశించిన 246 యూనిట్లు గాను 252 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం యొక్క ప్రగతిపై సమీక్ష ఈ సందర్భంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం యొక్క ప్రగతిపై జిల్లా కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు 87,130 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవడం జరగగా, దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన లబ్ధిదారులకు విశ్వకర్మ యోజన కింద లబ్ధి కలిగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జి.నాగరాజ రావు, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, ఏపీఎస్పిడీసీఎల్ ఏడి వివేకానంద స్వామి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ కార్పొరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ మహేష్, ప్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజనేయులు, ప్యాప్సియ ప్రతినిధి నాగరాజు, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, ఏపీపీసీబీ ఈఈ కిషోర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పీఎం విశ్వకర్మ యోజన జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ మెంబర్లు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విధులు నిర్వర్తిస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు గోవిందరెడ్డి బదిలీపై వెళ్లడంతో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో తోటి ఉపాధ్యాయులు గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు గోవింద్ రెడ్డికి పూల మాలవేసి శాలువాతో సత్కరించి గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది.

# డిక్కీ డిక్కీ.. దౌడ్.. దౌడ్!!

మొదటి పేజీ తరువాయి

కానీ సాధారణ వ్యక్తి కోట్లకు పడగెత్తాడంటే మరీ ఆయన వ్యవహారశైలి, మోసాలు, పాపాలు ఏ స్థాయిలో ఉంటాయో చెప్పనక్కర్లేదు... ఒకప్పుడు తినడానికే ఇబ్బంది పడిన ఈ మాయల మరాఠీ..అమాయకులు, డబ్బున్న వారినే టార్గెట్ చేసి ఆంధ్రాతో పాటు పలు రాష్ట్రాలలో కోట్లకు విలువ చేసే ఆస్తులను కూడబెట్టాడు. ప్రశ్నించే వారిని... ఎదురించే వారిని లేకుండా ఆ మండలంలో చక్రం తిప్పుతున్నాడంటే... ఈయనకు ప్రజా ప్రతినిధులు ఏ స్థాయిలో వత్తాసు పలుకుతున్నారో స్పష్టంగా అర్థమవుతోంది. రాజకీయాలలో సంపాదించింది కాక.. మరింత స్థాయిలో సంపాదించాలన్న దుర్బుద్ధితో అడ్డమైన పనులకు శ్రీకారం చుట్టాడనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. కొన్ని ఏళ్లుగా గుట్టు చప్పుడు కాకుండా అడ్డమైన అక్రమ వ్యాపారాలు చేసుకొంటూ ముందుకు సాగుతున్నాడనీ తెలిసింది.

## మహిమ గల చెంబు అంటూ మోసాలు మొదలు..

అమాయకులు, ధనవంతులు, కుబేరులను టార్గెట్ చేస్తూ ఈ కథనంలోని డిక్కీ మహిమ గల 'చెంబు' అంటూ మొదట బురిడి వ్యాపారం ప్రారంభించారు. ముందుగా డబ్బున్న వారిని పసిగట్టి చెంబు తీసుకొంటే... కోట్లలో సంపాదిస్తారని ఆశ చూపి మరో కండిషన్ పెడతాడు. తీసుకోని పక్షంలో ముప్పు వాటిల్లుతుందని భయభ్రాంతులకు గురి చేస్తాడు.. అనుమానంతో బాధితులు డిక్కీ నుంచి తప్పనిసరి పరిస్థితులలో వేలు, లక్షలు చెల్లించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి వారికి కల్పిస్తాడని తెలుస్తున్నది.అనంతపురంలో ఇద్దరు వ్యక్తుల వద్ద రూ. 2కోట్లు తీసుకొని వారికి ముఖం చాటేశాడు. ఈయన గారి ఆగడాలు, అక్రమాలు, అవినీతి, మోసాలు తదితర అంశాలపై ' మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య'లో వరుస కథనాలు ప్రచురించింది. కథనాలపై ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ఆరా తీసి డిక్కీ అక్రమాలపై నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. కథనాలు వరుసగా ప్రచురితం కావడంతో ఎక్కడ ఆయన బండారం బయట పడుతుందో అన్న ఆలోచనతో గత రెండు రోజులుగా మండలాన్ని వదిలి ఇతర ప్రాంతాలకు పరారైనట్లు విస్తృతంగా చర్చ నడుస్తోంది.

## ఐటి శాఖ అధికారులు ఆరా ?

మాయల మరాఠీ 'డిక్కీ' చేతిలో బాధితులెందరో అనే కథనం బుధవారం ' నేటి దినపత్రిక సూర్యలో' ప్రచురితమైంది. కథనాలపై జిల్లా ఐటి శాఖ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. డిక్కీ చేస్తున్న వ్యాపారం, మోసాలు, నష్టపోయిన బాధితుల వివరాలు ఐటి శాఖ అధికారులు తెలుసుకొనేందుకు ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. డిక్కీ సొంత మండలానికి చెందిన పలువురు డిక్కీ ఆగడాలు, ఆయన కూడబెట్టిన ఆస్తుల చిట్టాను అందజేసేందుకు సిద్ధమయ్యారు.

## కదిరిలో బాధితుల మకాం..

డిక్కీ చేతిలో మోసపోయిన బాధితులు ఇప్పటికే కదిరికి చేరుకున్నారు. పలు ప్రాంతాల్లోని బాధితులతో పాటు తాడిపత్రికి చెందిన ఓ మహిళ కదిరిలో మకాం వేసి డిక్కీ జాడ కోసం తిరుగుతున్నట్లు సమాచారం. డిక్కీ స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్దకు వెళ్లి చేసిన మోసాన్ని వెళ్లబోసుకొంది.రూ,లక్షల్లో నష్టపోయానని ఈ విషయంపై పెద్ద మనుషులు పంచాయతీ చేసి తిరిగి డబ్బులిచ్చే విధంగా ఒప్పందం చేశారని, నెలలు గడుస్తున్నా డబ్బు అందజేయలేదని సదరు మహిళ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. మరో వైపు పేపర్లో కథనాలు రావడం పట్ల ఆయన బండారం బయట పడడంతో పలు ప్రాంతాల నుండి బాధితులు మండల కేంద్రానికి చేరుకొని డిక్కీ గురించి ఆరా తీసినట్లు సమాచారం. బాధితులు వస్తుండడంతో ఆయోమయంలో పడిన డిక్కీ ఇతర ప్రాంతాలలో తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది.

## డిక్కీని వెనకేసుకొచ్చిన ప్రజా ప్రతినిధులు అడ్డంగా ఇరుక్కొనే అవకాశం?

డిక్కీ ఆగడాలు, అవినీతి అక్రమాలకు సహకరించిన ప్రజా ప్రతినిధులు ఇరుక్కొనే అవకాశం ఉన్నట్లు పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. చేసిన తప్పులకు సహకరించిన, ప్రోత్సహించిన వారి వివరాలను కూడా డిక్కీ బయట పెట్టే అవకాశం ఉండడంతో ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు ఆ మండలానికి చెందిన ఓ ముఖ్య నాయకుడు 'మేజర్‌న్యూస్'తో తెలిపారు. అయోమయంలో పడిన ప్రజా ప్రతినిధులు ఎక్కడ మా పేరు బయటకు వస్తోందోనని ఇప్పటికే వారి ధూతల ద్వారా డిక్కీ వద్దకు వెళ్లే టట్లు చేసి వారి పేర్ల బయటకు రాకుండా జాగ్రత్త పడినట్లు సమాచారం.

## పార్టీ నుండి సస్పెన్షన్ ?

ఒకప్పుడు ఆ మండలం ఆ పార్టీకి కంచు కోట... స్థానిక సంస్థల ఎన్నికల నుండి సార్వత్రిక ఎన్నికల వరకు తిరుగు లేకుండా మెజార్టీ సాధిస్తోంది. అయితే గత నాలుగు సంవత్సరాలుగా డిక్కీ ఆగడాలు..దాడులు.. బెదిరింపులు భరించలేని సొంత పార్టీ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. క్షేత్ర స్థాయిలో ఆయన ఆగడాలను భరించలేని దిగువ పార్టీ శ్రేణులు సైతం ఇతర పార్టీల్లోకి వలస బాట పట్టారంటే ఆయన వ్యవహార శ్కెలి ఎలాంటిదో అర్థమవుతోంది. పార్టీ తీవ్ర స్థాయిలో నష్టపోయిందన్న ఉద్దేశ్యంతో నియోజకవర్గ స్థాయి నాయకులు డిక్కీ ఆగడాలపై మెమోరాండంను తయారు చేసి పార్టీ అధిష్టానంకు పంపినట్లు సమాచారం. నియోజకవర్గ స్థాయి నాయకులు అందించిన వివరాల మేరకు ఇప్పటికే డిక్కీపై విచారణ చేపట్టి అధిష్టానంకు నివేదిక పంపినట్లు సమాచారం. త్వరలోనే పార్టీ నుండి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# రానున్న ఎన్నికల్లో జిల్లా అభివృద్ధే ప్రధాన అజెండా కావాలి



### జిల్లా సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు పుస్తకావిష్కరణలో వక్తలు

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

రానున్న ఎన్నికల్లో జిల్లా అభివృద్ధి ప్రధాన అజెండాగా మారాలని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. సిపిఎం జిల్లా కమిటీ ప్రచురించిన "అనంతపురం జిల్లా సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు" పుస్తకావిష్కరణ సభ గురువారం స్థానిక ఎన్జఓ హోమ్ లో జరిగింది. ఈ సభలో మాజీ ఎంఎల్సి డాక్టర్ గేయానంద్, మానవహక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎ. చంద్రశేఖర్, నీటిరంగ నిపుణులు ఎస్.ఎం. భాష, సామాజిక హక్కుల నాయకులు సత్యబోస్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్, మాజీ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, లలిత కళాపరిషత్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ ప్రసూన, మాజీ సైనిక ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు షేకన్న, రిటైర్డ్ తహశీల్దార్ జయరామప్ప, ఆర్టిసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు టిజిఎన్బరావు, రచయిత నానీల నాగేంద్ర, రాహుల్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ నల్లప్ప, వి. సావిత్రి, ఎస్. నాగేంద్రకుమార్, ఎం. బాలరంగయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలు కీలకమైనవన్నారు. ఈ రంగాలన్నింటిల్లో అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడి ఉందని, ప్రభుత్వాల విధానాలు, ప్రపంచీకరణ నేపథ్యంలో వచ్చిన కొన్ని అవకాశాలు కొద్దిమందిని సంపన్నులుగా మార్చగా, అత్యధికమందిని తీవ్ర పేదరికంలోకి నెట్టాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధికి దూరమైన గొంతులను, వారి బాధలను రానున్న ఎన్నికల అజెండాగా చేయడానికి సిపిఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే రోడ్లు, బ్రిడ్జిలు మాత్రమే కాదని మనిషి అభివృద్ధి చెందేందుకు ఏమి చేసామన్నదే నిజమైన అభివృద్ధి అని ఆ దిశగా పాలకులు ఆలోచించడం లేదన్నారు. ఎస్.ఎం. భాష మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి వనరులు అభివృద్ధి చేయకుండా ప్రతి ఎకరాకు నీరు ఇస్తామని ఉత్తరకుమార ప్రగల్భాలు పలికే పాలకులను నిలదీయాలన్నారు. హెచ్ఎల్సె, హంద్రీనీవా పథకాలు క్రమంగా నిర్వీర్యం అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సత్యబోస్ మాట్లాడుతూ ప్రభుత్వాల విధానాల ద్వారా దళితులు విద్య, వైద్యం, ఉపాధి కి దూరమవు తున్నారన్నారు. అభివృద్ధిలో అట్టడుగున దళితులు ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేవన్నారు.వి. రాంభూపాల్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ఖనిజవనరులు విస్తారంగా ఉన్న వాటి ఆధారంగా పరిశ్రమలు నిర్మించలేదన్నారు. పనుల కోసం గ్రామీణ పేదలు, చదువుల కోసం పిల్లలు, ఉద్యోగాల కోసం యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లితే తప్ప జీవించలేని స్థితి జిల్లాలో ఉన్నందుకు పాలకులు పశ్చాతాపం పడడంలేదన్నారు. జిల్లా అభివృద్ధి గురించి రానున్న ఎన్నికల అజెండాగా మార్చేందుకు సిపిఎం గత సంవత్సరం నవంబర్ నెల నుండి దశలవారిగా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. సదస్సు, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపనలు, మంత్రి, ఎంఎల్ఎ, ఎంపీ లకు ప్రత్యామ్నాయ విధానాల పత్రాలు అందచేసామన్నారు. అలాగే సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ ఆఫీసు వరకు ఆందోళనలు చేసామన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, వారి పార్టీ నాయకులకు ఈ పుస్తకాన్ని అందచేస్తామన్నారు. దీనిపై వారి విధానం ప్రకటించాలని ప్రజల ద్వారా డిమాండ్ చేసే కార్యక్రమాలను చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శులు వి. రామిరెడ్డి, ఆర్.వి. నాయుడు, ఆర్. చంద్రశేఖరెడ్డి, వెంకటనారాయణ, ముష్కిన్, క్రిష్ణమూర్తి, తరిమెల నాగరాజు, పోతులయ్య, రామాంజినమ్మ, మసూద్, ప్రకాష్, వలి, ముత్తుజా, ఇర్ఫాన్, సురేష్, పరమేష్, బద్రీష్ పాల్గొన్నారు.




- సమస్యలపై వినతిపత్రం ఇస్తే బుట్టలో పారేస్తారా
- అనంతపురం కార్పొరేషన్ లో మేయర్ తీరుపై...
- కార్పొరేటర్ ఆగ్రహం
- మేయర్ పై కమిషనర్ కు ఫిర్యాదు
- ఎన్నికలవేళ వైసీపీలో బగ్గుమన్న వర్గ విభేదాలు

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :

అనంతపురం నగర పాలక సంస్థలో అభివృద్ధి విషయంలో పాలకమండలిలోని మేయర్ ఓ కార్పొరేటర్ మధ్య వర్గ విభేదాలు తారా స్థాయికి చేరాయి. మునిసిపల్ కార్పొరేషన్ లో మేయర్ వర్సెస్ కార్పొరే టర్ అన్న పరిస్థితి అక్కడ మారిపోయింది. ఓ కార్పొరేటర్ గా తమ వార్డులో ఉమానగర్ ,సూర్య నగర్ మధ్య ఉన్న వంక బ్రిడ్జి కింద పారిశుధ్యం లోపించి అడివిని తలిపిస్తూ విషపురుగులకు నిలయంగా మారిందని, వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పిస్తే వాటిని పరిష్కరించాల్సింది పోయి ఆ వినతి పత్రాన్ని చెత్తకుండీలో పారవేయడమేమిటంటూ అధికార పార్టీకి చెందిన 14 వడివిజన్ కార్పొరేటర్ అబూ సాలెహా మేయర్ వసీం నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడినట్లు సమాచారం. సొంత పార్టీకి చెందిన కార్పొరేటర్ నన్నది కూడా చూడకుండా ఇలా వ్యవహరించడం ఓ మేయర్ గా సరైన పద్ధతి కాదని తోటి కార్పొరేటర్ల వద్ద తమ గోడును వెళ్ళబోసుకున్నట్లు తెలుస్తోంది. ఒక కార్పొరేటర్ గా తమ డివిజన్ పరిధిలోని సమస్యలను విన్నవించడం తప్ప అంటూ ఆయన ప్రశ్నిస్తున్నారు. ఎంతో ఓపికతో ఇప్పటి వరకు ఎన్నో మార్లు మేయర్ దృష్టికి తీసుకెల్లినా కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం. వార్డులోకి వెళితే ప్రజలు అడిగే సమస్యలను తీర్చలేక సతమతమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని పలువురితో పంచుకున్నారు. సమస్యను సొంత పార్టీకి చెందిన మేయర్ కావడంతో అధికారులకు తెలుపకుండా విన్నవిస్తే నిర్లక్ష్యం చేశారని, కార్పొరేటర్ గా గెలిచి ప్రజలకు ఏమి చేయలేకపోతున్నానన్న బాధ తనలో వెంటాడుతోందని, వార్డు ప్రజల కోసం వారి సమస్యలు కొంతైనా తీర్చాలనే దృష్టిలో పెట్టుకొని విధిలేని పరిస్థితిలో మేయర్ పై కమీషనర్ కు ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన మీడియా ప్రతినిధులతో ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ గా మీరైనా మా వార్డు సమస్యలను ఆలకించి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించినట్లు సమాచారం.

## మేయర్ కార్పొరేటర్ మధ్య సఖ్యత కుదుర్చేదెవరో..

మేయర్ కార్పొరేటర్ల మధ్య సయోధ్యకు ఎవరు ముందుకు రాకపోవడం చూస్తుంటే పాలక పాలక వర్గంలో నెలకొన్న అంతర్గత విభేదాలు భారీ స్థాయిలోనే ఉన్నట్లు చెప్పకనే తెలుస్తోంది. అనంత కార్పొరేషన్ లో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తుండడంతో సమస్యలు కూడా కుప్పలు తెప్పలుగా తాండవిస్తున్నాయన్నది ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. చిన్నపాటి సమస్యనైనా పరిష్కరించ లేనప్పుడు అధికారులు ఎందుకు పాలకవర్గం ఎందుకు ఉండాలంటూ ప్రజలు ప్రశ్నించే పరిస్థితి అనంతలో నెలకొంది. ఇప్పటికైనా పాలకవర్గం బేశజాలకు పోకుండా ప్రజల కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## ఎన్నికలవేళ వైసీపీలో ఆందోళన..?

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో పాలకవర్గం మధ్య నెలకొంటున్న వివాదం చిలికి చిలికి గాలివానగా మారి వర్గ విభేదాల కు దారితీస్తోందని చెప్పొచ్చు. నివురు గప్పిన నిప్పులా ఉన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గు మంటున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు డివిజన్ కార్పొరేటర్ లు అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది . కార్పొరేటర్ గా చిన్నపాటి సమస్యలనైనా తీర్చాలని పలుమార్లు పాలక వర్గం ,అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదంటున్నారనే విమర్శలు లేకపోలేదు. గురువారం మున్సిపల్ కమిషనర్ కలిసి వింత పత్రం సమర్పిస్తూ నేరుగా మేయర్ తీరుపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

## హామీ మేరకు బకాయిలు మొత్తం చెల్లించిన ముఖ్యమంత్రి జగన్..

### – ఆసరా సంబరాలలో వైసిపి నాయకులు



కదిరి , మేజర్ న్యూస్ : గత ఎన్నికల కంటే జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు డ్వాక్రా మహిళా సంఘాల రుణాలను మాఫీ చేసి మనసున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలిచారని వైఎస్ ఆర్సిపి నాయ కులు కొనియాడారు. గురువారం పట్టణ సమీపము పివిఆర్ ఫంక్షన్ హాల్ లో సూచించారు మహిళా సంఘాల సభ్యులకు వైఎస్ఆర్ చేయూత చెక్కును సమన్వ యకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్, సిఈసి సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి లు అందజేశారు. కదిరి రూరల్ మండలంలో 9404 మంది అక్క చెల్లెమ్మలకు రూ. 5.91 రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని దేశంలోని ప్రథమ స్థానంలో నిలిపేందుకు జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు మహిళలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకిర్, నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నజీమున్నీసాదిక్, మాజీ చైర్మన్ వేముల ఫర్హాన్, కొమ్ము విజయభాస్కర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా రామనాథరెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల్లో భాగంగా ఓడి చెరువు తహసిల్దార్ పనిచే స్తున్న రామనాథ్ రెడ్డి ఆమడగూరు తాసి ల్దార్ గా నియమిం చారు. ఎన్నికలు సంఘం ఆదేశాల మేరకే ఈ బదిలీలు చేపట్టినట్లు తెలిసింది.

## భోజన సదుపాయం కల్పించిన ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి 7 వ వార్షికోత్సవం కు( పిహెచ్పిఎస్) అధ్యక్షులు మన్నె పాకుల మాధవ ఆధ్వర్యంలో గురువారం చెప్పిన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత దంపెట్ల శివ హాజరై మాట్లాడుతూ 140 కోట్ల మందికి ఒక్క అంబేద్కర్ పుడితే, మన హక్కుల కోసం, మన రాజ్యం, మన జాతి అంతా కలసి ఒక అంబేద్కర్ కాలేమా అని తన నినాదాన్ని తెలియజేసారు. తరువాత పిహెచ్పిఎస్ మాధవ ఆధ్వర్యంలో ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమం అనంతరం వార్షికోత్సవానికి విచ్చేసిన వారందికి ట్రస్ట్ తరుపున చైర్మన్ దంపెట్ల శివ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎరువుల దుకాణం తనిఖీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని కొక్కం టి క్రాస్ నందు అమ ర్నాథ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణంను గురువారం మడకశిర ఏడిఏ క్రిష్ణ మీనన్, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయ క్ తనిఖీ చేశారు. రికార్డులు, బిల్లు బుక్కులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్ , ఇన్వా యిసులు తదితరాలు తనిఖీ చేశారు. అమ ర్నాథ్ ట్రేడర్స్ లో 36,350రూపాయల పురుగుమందులకు సంబంధించి ఇన్ వాయిస్ తీనందున వాటి అమ్మకాలు నిలు పుదల చేయడం జరి గింది. తిరిగి 21 రోజుల్లో వాటి ఇన్వా యిస్ తెచ్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిం ది. ఎస్ బి ఎం అగ్రో ట్రేడర్స్ లో రూ.85,800లకు సంబం ధించి ఎరువులకు అమ్మకం నిలుపుదల చేయడం జరిగింది. ప్రతి పురుగుమందుల దుకాణంలో డీలర్లు , ఎరువుల దుకాణం డీలర్లు రైతులకు కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని మరియు స్టాక్ రికార్డులో అన్ని వివరాలు రాయాలని డీలర్లకు హెచ్చరిం చడం జరిగింది. విత్తనాలు పురుగుమం దులు ఎరువులు సంబంధించిన వివరా లు అన్నియు రికార్డు లో తప్పనిసరిగా రాయాలని అట్లు లేనియెడల చట్టప రమైన చర్యలు తీసుకోనబడతాయని హెచ్చరించారు.



# రాప్తాడు వైసీపీలో ప్రారంభమైన తిరుగుబాటు

- ఆ పార్టీ నేతలు ఒక్కరు కూడా అక్కడ ఉండలేకపోతున్నారు
- అందుకే చెప్పి మరీ.. టీడీపీలోకి వస్తున్నారు
- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- చియ్యేడులో భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమం



రాప్తాడు, మేజర్‌న్యూస్: వైసీపీలో తిరుగుబాటు ప్రారంభమైందని.. ఆ పార్టీ నేతలు ఎమ్మెల్యేలను హెచ్చరించి.. టీడీపీలోకి వస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలో వైసీపీకి కీలకంగా ఉన్న చియ్యేడు గ్రామంలో వైసీపీ కీలక నేత చిన్నగొర్ల సాయినాథ్ రెడ్డితో పాటు 40కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. తాము చేరింది నియోజకవర్గం అంతా తెలియాలన్న ఉద్దేశ్యంతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. మాజీ మంత్రి పరిటాల సునీతను గ్రామానికి ఆహ్వానించి.. వందలాది మంది శ్రేణుల మధ్య పార్టీలోకి చేరారు. గ్రామం మొత్తం పసుపుమయంగా మార్చేసి.. ఒక విజయోత్సవ ర్యాలీని తలపించే విధంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయినాథ్ రెడ్డితో పాటు ఇతర నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో పెద్ద కాటప్పగారి చందు, బాల కుళ్లాయప్ప, ఏ.పెద్దన్న, ఏ.సత్యనారాయణ, బుల్లే నరేంద్ర, కుమ్మరి ప్రకాష్, ఎం. నారాయణస్వామి, చిన్న వెంకట్రాముడు, బాల కదిరప్ప, బ్రహ్మచారి నరసింహులు, టి. పెద్దన్న బి.విష్ణువర్ధన్, బి. వినోద్ కుమార్, బుల్లే రామాంజనేయులు, బుల్లే నాగేంద్ర, దుబ్బమ్మ గారి రామాంజనేయులు, బి. గోపాల్, తిమ్మన్నగారి నరసింహులు, బోయపాటి గంగాధర, పెద్ద కాటప్పగారి భాస్కర్, రమేష్, కుమ్మరి ఓంప్రసాద్, వి.ఆదినారాయణ, రాజప్పగారి శంకర్, బుల్లే సూర్యనారాయణ, బుల్లే గోపాల్, ఎట్టి నారాయణ స్వామి, చిన్న కుళ్లాయప్ప, బాల కదిరిప్ప, బాల కుళ్లాయప్ప, బుడ్డప్పగారి నరసింహులు, బుడ్డప్ప గారి రాము, అంకే కదిరిప్ప తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం ఎంతో కృషి చేశానన్నారు. తన సొంత ఖర్చులతో భారీ మెజార్టీ వచ్చేలా చేశానన్నారు. ఇంత చేస్తే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వారి సోదరులు కనీస గౌరవం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేను చేరేది నియోజకవర్గం అంతా తెలియాలని.. అందుకే గ్రామంలో ఈ స్థాయిలో కార్యక్రమం నిర్వహించి పార్టీలో చేరినట్టు చెప్పారు.

**వైసీపీలో ఏఒక్క నాయకుడు కూడా ఉండలేకపోతున్నారు**

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పు నుంచి ప్రజలే కాకుండా ఆ పార్టీ నేతలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రత్యేకించి రాప్తాడులో ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరుల తీరుతో విసిగిపోయి.. ఎంతో అయిష్టంగా భయంతో ఆ పార్టీలో కొనసాగుతున్నారన్నారు. సాయినాథ్ రెడ్డికి గ్రామంలో మంచి పేరు ఉందని అలాంటి నాయకుడు పార్టీ వీడారంటే ఎమ్మెల్యే సోదరులు ఎంత బాధపెట్టారో అర్థమవుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుని ఎవరూ ఆపలేరని.. రాప్తాడులో వైసీపీ ఉండదని చెప్పుకునే రోజులు వస్తాయన్నారు. పార్టీలోకి చేరిన సాయినాథ్ రెడ్డితో పాటు ఇతర నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చే బాధ్యత నాది అని సునీత అన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా.. సమస్య ఉన్నా.. నాకు చిన్నమాట చెబితే చాలన్నారు. తెలుగుదేశం పార్టీలో చియ్యేడు గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు సునీత వివరించారు. 2019లో, 5కోట్ల నాబార్డ్ నిధులతో చియ్యేడుతో పాటు 13 గ్రామాలకు సత్యసాయి వాటర్ స్కీమ్ ఏర్పాటు చేస్తే.. ఇప్పుడు ఈ పథకాన్ని సరిగా నిర్వహించలేకపోతున్నారన్నారు. 10లక్షలతో సిసి రోడ్లు, 70 వరకు ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, మహిళలకు డ్వాక్రా ఋణాలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ లోన్లు, కాపునేస్తం రుణాలు, 10 లక్షలతో చెరువుకు సప్లై ఛానల్ మంజూరు చేసిన విషయాల్ని వివరించారు. రైతు రుణమాఫీ, డ్రిప్, స్ప్రింక్లర్లు వంటివి మంజూరు చేసినట్టు సునీత తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చియ్యేడు గ్రామం నుంచి భారీ మెజార్టీ రావాలని.. అప్పుడు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు.

## కదిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర కోఆర్డినేటర్ అనురాధ..



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని గురువారం స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ అనురాధ సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఇక్కడి సేవలు బాగు న్నాయని, ఆస్పత్రికి శుభ్రంగా ఉంచా రని , చిన్న చిన్న పొరపాట్లు ఉన్నాయి, అవి సరి చేసుకుంటే బాగుం టుందన్నారు. అలాగే టీవీ ల్యాబ్ ను సందర్శించి కేసు లను పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఎస్ వి కృష్ణారెడ్డి, జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య, హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ హుస్సేన్ భాష, డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు నర్సింగ్ సూపర్డెంట్ వలసలాదేవి, హెడ్ నర్సులు, టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జెడికు శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ-2లు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
పాఠశాల విద్యాశాఖ కడప ఆర్జెడిగా బాధ్యతలు స్వీకరించిన రాఘవ రెడ్డి ని గురువారం ఎంఈఓ-2 సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, ఎస్సీ ఎస్టీ హెచ్ఎం,ఎంఈఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు తారా చంద్రనాయక్, సీనియర్ ఎంఈఓ జయ నాయక్ , పెద్దపప్పూరు ఎంఈఓ -2 ఓబులపతి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పూలమాల ,శాలువాతో సత్కరించారు.



## వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని రుద్రంపేట బైపాస్ లో ఉన్న జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన 70 మంది నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులను ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, యల్లనూరు ప్రసాద్ సమక్షంలో గురువారం అందజేశారు. నాయి బ్రాహ్మణులైన వాయిద్య కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని వారు తెలియజేశారు.

## ఆలయ ధర్మకర్తల పాలక మండలి నియామకానికి దరఖాస్తులు స్వీకరణ

### – దేవస్థానం కార్యనిర్వాణ అధికారి నరసింహ మూర్తి

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండల పరిధిలో జిల్లెడగుంట, భక్తరహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ములకు నూతనంగా ధర్మకర్తల పాలక మండలి నియామకానికి సంబందించి కర్నూల్ ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్ ఆదేశం మేర నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి నరసింహామూర్తి తెలిపారు. ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ కార్యాలయంలో దరకాస్తులు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. అసక్తిగల వారు 20రోజుల లోపు భర్తీ చేసిన దరఖాస్తుల ను కర్నూలు ఉప కమిషనర్ కార్యాలయమునకు పోస్ట్ ద్వారా కాని నేరుగా కాన అందజేయాలని అధికారి నరశింహమూర్తి తెలిపారు.

# అసత్య ప్రచారాలకు కేరాఫ్ అడ్రస్ వైఎస్సార్‌సిపి

**-ప్రతి మాట, ప్రతి అడుగు అసత్యమే - సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వైఎస్సార్‌సిపి పేటిఎం బ్యాచ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, అసత్య ప్రచారాలను తిప్పి కొట్టే బాధ్యత ప్రజలు తీసుకోవాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని కార్యాలయంలో సవితమ్మ మాట్లాడుతూ నిన్నా మా అధినేత చంద్రబాబు నాయుడు, దేశ హెూమ్ మినిస్టర్ అమిత్ షా కలిపి చేసిన పోస్టర్ వైఎస్సార్సీపీ అసత్య ప్రచారాలకు పరాకాష్ట, అసలు వైఎస్సార్‌సిపి పేటిఎం బ్యాచ్ ఎంత నీచ స్థితికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చన్నారు. బాబు ఢిల్లీలో అడుగు పెట్టకముందే విష ప్రచారం భేటీ మొదలు కాకుండానే పొత్తులు, సీట్లు ఖరారు అంటూ ప్రచారం, మళ్లీ రెచ్చిపోయిన వైసీపీ పేటీఎం బ్యాచ్ మార్ఫింగ్ ఫొటోలు, లోగోలతో తప్పుడు వార్తల సృష్టి. ఈ అసత్య ప్రచారాలు చేసే వాళ్లకు భవిష్యత్తు లో తగిన బుద్ధి చెప్తామని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని మీరు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక చేశారు. మీ నాయకుడు జగన్ రెడ్డి మీద సిబిఐ, ఇడి కేసులు ఉన్నందు వల్లనే ఢిల్లీ పెద్దల కాళ్ళు పట్టుకొంటున్నాడని ఆ దౌర్భాగ్యం మా నాయకుడు చంద్రబాబు నాయుడుకు లేదని వైసీపీ ప్రభుత్వం పై సవితమ్మ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు మాగే, జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, ఎర్రమంచి మాజీ సర్పంచ్ సోము, త్రివేంద్ర నాయుడు, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, అన్సార్ భాష, ఐ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, కేతగానిచేరువు లోకేష్, అంజినప్ప, వాసుదేవరెడ్డి, బాబు, మద్దిలేటి, రమేష్, శెట్టిపల్లి మంజు, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా చంద్రన్న



**ధర్మవరం మేజర్ న్యూస్:** మహిళలకు చంద్రన్న అండగా ఉంటారని టీడీపీ అధికారం లోకి రాగానే మహిళా శక్తి పథకం అమలు చేయడం జరుగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 37వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టీడీపీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్రంలో గత టీడీపీ పాలనలో చంద్రబాబు సీఎంగా అభివృద్ధికి అందలం వేశారని, ప్రస్తుత వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలకు పూర్తీగాసమాధి కట్టారన్నారు. ఇంటింటా తిరిగి వైసీపీ అరాచకాలను వివరించడంతో పాటు టీడీపీని గెలిపించి సూపర్బిక్స్ పథకాలు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేని ప్రసాద్నాయుడు, రాళ్లపల్లిషరీఫ్, మాధవరెడ్డి, శీలామూర్తి, కొత్తపేట ఆది, గోసల శ్రీరాములు, బడిగింజల రమణ, కరెంటు ఆది, కత్తుల బాబ్లీ, మాదనసుబ్బయ్య, రాయపాటి శివ, ఉస్మాన్, బీరే శీన,కేతినేని రాజ, జనసేన పార్టీ మత్స్యకార విభాగపు రాష్ట్ర ప్రదానకార్యదర్శిబెస్తశ్రీనివాసులు,తెలుగుమహిళలు కత్తులనునీత, స్వర్ణకుమారి, మున్ని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు మండల నూతన కార్యవర్గ ఎంపిక



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ కుందుర్పి మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వై రాజు, రేవణ్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర నేత కృష్ణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఎంపిక ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులుగా వై,రాజు, ప్రధాన కార్యదర్శిగా కే.రెవణ్ణ, ఉపాధ్యక్షులుగా యం వరలక్ష్మి, యస్ సరస్వతి, కార్యదర్శిలుగా కె బాబు, యం వీరేష్, కోశాధికారిగా గురుస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కె.క్రిష్ణమూర్తి, రాదాకృష్ణంరాజు, చెన్నరాయప్ప, హనుమంతప్ప, జె.క్రిష్ణమూర్తి, మహిళా కన్వీనర్ పి.వాణి, సిపియస్ కన్వీనర్ కె.తిప్పేస్వామి, ఉపాద్యాయవాణి కన్వీనర్‌గా డి.మంజునాథ, పదిమంది కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ సంఘం బలోపేతనానికి కృషి చేస్తామన్నారు.

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే

**- మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి**

**-అంచనాలు కొండంత... ఖర్చులు పిసరంత**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రూ.13వేలకోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనకే చెల్లుతుందని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికె పార్థసారథి పేర్కొన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు, మద్యం బాండ్లు రూ.16,000 కోట్లు, కార్పొరేషన్ హామీలు రూ.1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు రూ.94,928కోట్లు, డిస్కమ్ బకాయిలు రూ27,284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు, వైఎస్సార్‌సిపి హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయన్నారు. 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు అప్పులాంధ్రప్రదేశ్‌గా ఏపీని మార్చిన ఘనత ఒక్క జగన్ కే చెల్లు అన్నారు. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్ గా మారిందని, వైసీపీ హయాంలో ధరల పెంపు పన్నుల భారం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెంచేశారని, విద్యుత్ ఛార్జీల వడ్డనలో వైసిపి సర్కార్ ఎక్కడా రాజీపడని పడలేదన్నారు. వైసీపీ ఇప్పటి వరకు 7 సార్లు పెంచిందని, సర్ చార్జీల పేరుతో మరింతగా వడ్డింపు, విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ.వెయ్యి కోట్ల అవినీతి, నాడు నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ.3వేల కోట్ల అవినీతి, జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధింపు, మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. నాసిరకం మద్యంతో 30వేల మందిని జగన్ సర్కార్ పొట్టన పెట్టుకుందన్నారు. ఆరోగ్య శ్రీకి బడ్జెట్ లో నిధులు అంతంత మాత్రమేనని, తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్ రద్దు చేసిన సైకో సర్కార్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేసి, 35లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్ లో మొండిచేయి చూపిందన్నారు. రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గించేసి, సున్నా వడ్డీ పంట రుణాలను 5లక్షల నుంచి 3 లక్షలకు కుదించేశారన్నారు. ఆక్వా రంగాన్ని అథోపాతాళానికి తొక్కిన బుగ్గన అన్నారు. యూనిట్ విద్యుత్ పై రూ.2 వడ్డన,ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణం పేరుతో బడా కాంట్రాక్టర్లకు దోచిపెట్టారాన్నరు. జీఓ నెంబరు217 ద్వారా మత్స్యకారుల కడుపుకొట్టారన్నారు. నేతన్ననేస్తం పేరుతో నేతన్నల బతుకుల్లో నిప్పులు, నూలు, రంగులు, ముడిసరుకులపై సబ్సిడీలు రద్దు చేసి, పేరుకే బీసీ సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులు రూ.75వేల కోట్ల దారిమళ్లింపు చేసి 30 పథకాలు రద్దు చేశారన్నారు.

# విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడి

**- ఖండించిన టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల పరిధిలో లోచర్ల సచివాలయంలో ఆర్ఐ దుర్గేష్ పై వైసీపీ నాయకుడు నారాయణస్వామి దాడి చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి బికె పార్థసారథి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రజలకే కాదు అధికారులకు కూడా రక్షణ లేకుండా పోయిందని, మొన్నటి రోజున విశాఖపట్నంలో తహసిల్దార్‌ను చంపడం, నిన్నటి రోజున ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసును పొట్టన పెట్టుకున్న సంగతి మరవకముందే ఆర్ఐ పై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో ఎవరికి రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఇటువంటి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, ప్రజానీకం, స్వేచ్ఛగా ఉండాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని తెలియజేశారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం జనవరి 26న సమాజ సేవకుడు మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా బెంగళూరు ఆసుపత్రి కి రిఫర్ చేసినవారిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ, నాగభూషణాచారి, శ్రీనివాసులు, హరికృష్ణలు న్యూరో ప్రాబ్లం మరియు కార్డియో ప్రాబ్లం, లెన్స్ ప్రాబ్లం ఉన్నవారు చికిత్సలు పొందుతున్న వారిని మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ బెంగళూరు సప్తగిరి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారితో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని తెలుగుదేశం పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు పెనుగొండ నియోజకవర్గం ఇంచార్జ బీకే పార్థసారథి ఫోన్లో పరామర్శించారు. పేషెంట్లు మాట్లాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాకు ఇంత దూరం వచ్చి మాతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నందుకు ఉమర్ ఖాన్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తేనీటి విందులో ఉషశ్రీ చరణ్ రెడ్డి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామపంచాయతీ బాలన్న గారి పల్లి కి చెందిన గోరంట్ల మండలం అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామ కృష్ణారెడ్డి నివాసంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి విందుకు హాజరయ్యారు. ఉషశ్రీ చరణ్ రెడ్డి గోరంట్ల మండలంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా పుట్టగుండ్లపల్లి గ్రామపంచాయతీలో కార్యక్రమానికి వెళుతూ సందర్భంలో గోరంట్ల మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి మరియు నార్సింపల్లి నాయకులు ఆహ్వానం మేరకు గోరంట్ల మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి నివాసానికి విచ్చేసిన చరణ్ రెడ్డిని గజమాలతో శాలువతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారి నివాసంలో తేనేటి విందు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింపల్లి శివారెడ్డి, పద్మనాభరెడ్డి, జెడ్పిటిసి పాలే జయరాం నాయక్, రఘురామిరెడ్డి, బాలన్న గారి పల్లి ఆదిరెడ్డి, మందలపల్లి రాజారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెలుగుప్ప మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై పనులపై టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పని చేయుచున్న ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు టెక్నికల్ అసిస్టెంట్స్ లు లేబర్ రిపోర్టింగ్, 100 రోజులకు దగ్గరగా ఉన్న కుటుంబాలకు పనులు కల్పించి 100రోజులు పూర్తి అయ్యేలాగ తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బరాజు, ఏపీవో భాగ్య లక్ష్మి, హౌసింగ్ ఏఈ శివా రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటరు ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రతిష్టను భ్రష్టు పట్టిస్తే సహించం

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గంలో ఇంచార్జ్ అనుమతి లేకుండా పార్టీని బలహీనపరిచే ఏ కార్యక్రమాలు చేయకూడదని,ఎవరైనా సరే ఇంచార్జ్ అనుమతితో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కార్యకర్తలను నాయకులను కలుపుకొని పోవాలని



పుట్టపర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇష్టానుసారంగా క్రమశిక్షణ రహిత్యానికి పాల్పడితే నియోజకవర్గ ఇన్చార్జ్ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్చార్జ్ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా మండల పార్టీ కూటమి మరియు అనుబంధ కూటమి నాయకులతో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండల కన్వీనర్ రామాంజనేయులు,మాజీ సింగల్ విండో డైరెక్టర్ వెంకటేష్, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ. తెలుగు యువత నాయకులు కోనంకి గంగాధర్, మనోహర్, అంబులెన్స్ రమేష్, మురళి, శంకర్ , గంగాధర్ , గణేష్, యూనిట్ ఇన్చార్జులు కేశవ నాయుడు, ఉమాపతి, దేవేందర్ రెడ్డి, సుభాష్ చంద్ర తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రతపై బైక్ ర్యాలీ నిర్వహించిన ఆర్టీసీ ఉద్యోగులు

కదిరి, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా మా సోత్సవములు సంద ర్భంగా గురువారం కదిరి డిపో, కదిరి పట్ట ణము నందు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిం ది. ఈ బైక్ ర్యా లీకి ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ హాజరై ర్యాలీకి పచ్చ జెండా ఊపి గ్యారేజీ గేట్ నుండి ప్రారం భించారు. ఈ సంద



ర్భంగా మధుసూ దన్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పైన ప్రతి ఒక్క రూ జాగ్రత్తగా ఉండా లని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపా లని, రోడ్డు నిబంధ నలు తప్పనిసరిగా పాటించాలని, సురక్షి తమైన ప్రయా ణమున కు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ఎంచుకో వాలని ఆయన కోరారు. గేట్ మీటింగ్ లో ఉద్యోగుల నుద్దేశం చిన మాట్లాడారు. డిపో ప్రాంగణం నుండి ప్రారంభించబడిన ర్యాలీ కాలేజీ సర్కిల్ వరకు కొనసాగింది ఇందులో పాల్గొన్న డిపో మేనేజర్ బి. మైనుద్దీన్ మాట్లాడు తూ ఏపీఎస్ఆర్టీసీ నందు శిక్షణ పొందిన డ్రైవర్లు, రోజువారి పరీ క్షలు నిర్వహిస్తూ డ్యూ టీలకు పంపుతున్న డ్రైవర్లు ఉండటం వలన ప్రమాదాల రేటు చాలా తక్కువలో ఉన్నదని కావున ప్రయాణికులు తమ ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను కోరుకోవాలని కోరారు. ఈ రోడ్డు భద్రత మాసో త్సవములలో రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు హరిత, హరి మోహన్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ, అసోసి యేషన్ నాయకులు బైరిశెట్టి ఎన్వి రమణ, పి శంకరప్ప, నబీ రసూల్, గంగాద్రి పాల్గొన్నారు.

## అధికారులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :గత రెండు రోజుల క్రితం కొత్తచెరువు మండలం రెవెన్యూ ఇబ్బంది పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని, ఒడిసి రెవెన్యూ సిబ్బంది గురువారం తమ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భవిష్యత్తులో



ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుం డా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, నాగేంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన..

అమడగూరు, మేజర్ న్యూస్ : తమ విధి నిర్వహణలో పేదల సంక్షేమం కోసం నిరంత రం శ్రమి స్తున్న రెవెన్యూ ఉద్యో గులపై కొంతమంది దాడులకు పాల్పడడం సమం జసం కాదని తహసిల్దార్ వెంకట రెడ్డి పేర్కొ న్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాల యం ఎదుట తాసిల్దార్ వెంకటరెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటరెడ్డి మాట్లాడుతూ సత్య సాయి జిల్లా కొత్తచె రువు మండలంలో తమ విధి నిర్వహ ణలో భాగంగా రెవె న్యూ ఇన్స్పెక్టర్, దుర్గే ష్, వీఆర్వో చెన్నయ్యలు లోచర్ల గ్రామంలో నవరత్నాల భాగంగా జగనన్న లేవుట్ లో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా తమ విధులు నిర్వ హిస్తున్న ఆర్ ఐ, విఆ ర్ఓ లపై అదే గ్రామా నికి చెందిన సర్పంచ్ గంగమ్మ తనయుడు నారాయణస్వామి రెవెన్యూ ఉద్యోగులపై తమ ఇస్టా రాజ్యాంగ వ్యవహరి స్తూ బూతు లు తిడుతూ దాడికి పాల్పడడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుం డా చూడాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఈశ్వరయ్య, వీఆర్వోలు మోదిన్ భాష, పవన్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ కులశేఖర్ రెడ్డి, మంజునాథ, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే..

**– టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : వైకాపా సర్కారు పాలనలో భాధ్యతాయుత మైన ఆర్థిక శాఖా మంత్రి హోదా పదవులో వుంటున్న బుద్దాన ప్రసాద్ శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ మాత్రం రాష్ట్ర ప్రజలకు ఉపయుక్తంగా లేక పోవడంతో పాటు అది కేవలం అంకెల గారడీని తలపిస్తోందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియాజక వర్గ సమన్వ యకర్త గుండుమల తిప్పేస్వామి ఎద్దేవా చేశారు. గురువారం పట్టణం లోని బాలాజి నగర్లో వుంటున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో పాల్గొన్న గుండుమల మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంతగా బూతద్దంలో అగుపించేలా చేసి ఖర్చులు మాత్రం పిసరంత చూపారని వ్యంగ్యాస్త్రాలు సందించారు. అంతేకాకుండా రూ.13వేల కోట్ల రెవెన్యూ రాష్ట్ర బడ్జట్ లోటుండగా రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన చాతురత ఘనత ఆర్తిక మంత్రి బుగ్గానేకే దక్కుతుంద న్నారు. దీనికి తోడు ప్రవేశపెట్టిన బడ్జట్ మూలానా రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమిలేదుకాని ప్రజల మీదపన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో నియోజకవ ర్గం పరిశీలకులు పులివెందు ల పార్థసారథి రెడ్డి , పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్, జిల్లా కార్యదర్శి అమరాపురం మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, జిల్లా కురుబా సంఘం కన్వీనర్ గోవిం దప్ప, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామాంజనే యులు, కల్లుమరి సర్పంచ్ నాగరాజు, క్లస్టర్ ఇంచార్జీ నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్అధ్యక్షుడుతిప్పేస్వా మి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రిటైర్డ్ ఇంజనీర్ మల్లికార్జున, మాజీ మార్కెట్ చైర్మన్ రఘురాం, కృష్ణప్ప మాజీ సర్పంచ్ నారాయణప్ప, మైనారిటీ అధ్యక్షుడుదాదు ,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అసమ్మతి నేతల సమావేశం..

**– భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**



నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజక వర్గ లో వైఎస్ఆర్సిపి పార్టీలో అసమ్మతి నేతలు స్వరం రోజు రోజుకు పెరుగుతోంది. అందులో భాగంగానే గత నెల రోజులుగా పుట్టపర్తి నియోజకవర్గంలో ఆ పార్టీ నాయ కులు వివిధ మండ లాల్లో అసమ్మతి నేతలు అందరూ ఏకమై ఒకచోట చేరి ప్రస్తుత నియోజకవర్గ శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇస్తే... తాము పనిచేసే ప్రసక్తి లేదని అధిష్టానంకు తేల్చి చెప్పారు. అందులో భాగంగానే గురువారం మండల కేంద్రమైన నల్ల మాడలో ఆరు మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి కొత్తచెరువు మండల సీనియర్ నాయకుడు లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, నల్లమాడ మండలం నుంచి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, శేషాద్రి రెడ్డి, దేవుల నాయక్, జయ రాం రెడ్డి, ఆమడ గూరు మండల రాజా రెడ్డి, పుట్టపర్తి , బుక్క పట్నం మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండాలు భుజాన మో సుకుని పార్టీ గెలుపు కోసం ప్రత్యర్థి పార్టీల నాయకులతో చీదురిం పులకు గురై ఎన్నో అవమానాల గురై కేసులు పెట్టించు కుని జైలుకు వెళ్లి పార్టీ యే ప్రాణంగా పనిచేశా మని, ప్రస్తుతం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి రావడంతో పుట్టపర్తి నియోజక వర్గంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలిపించి అహర్నిశలు కష్టపడి పని చేశామ న్నారు. ఎమ్మెల్యే తమ మాట కు విలువ లేకుండా కష్టపడిన కార్యకర్తల ను పక్కన పెట్టి ధనార్జ నే ధ్యేయంగా పనిచే స్తూ సొంత పార్టీ నాయ కుల పైనే అక్రమ కేసు లు బనాయించి జైలు పంపాడు అని అలాం టి వ్యక్తికి నియోజ వర్గం టికెట్ ఇస్తే పనిచేయ కపోవడంతో పాటు ఆయన ఓటమికి నిర్విరామంగా కృషి చేస్తామని బహిరంగంగా సమావేశంలో పేర్కొ న్నారు. తాము అందరం వైఎస్ఆర్సిపి పార్టీయేనని, ఆయన కు కాకుండా ఎవరికి టికెట్ ఇచ్చినా జగన న్నకు పుట్టపర్తి నియో జకవర్గ అభ్యర్థి నీ గెలి పించి కానుక తీసు కువెళ్తామ న్నారు. అధి కారంలో ఉండి కష్ట నష్టాలు చూసుకో వాల్సిన నాయకులే తమ పైన కక్షపూరి తంగా వ్యవహరించి కార్యకర్తలు సర్వనాశ నం చేయడం జరిగిం దన్నారు. అందుకోసం నియోజకవర్గంలో ఆరు మండలాల్లో అసమ్మతి నేతలు రోజుకో మండలాన్ని పర్యటించి శ్రీధర్ రెడ్డికి టికెట్ రాకుండా అడ్డుకుంటామని బహిరంగంగా ప్రకటించారు. శ్రీధర్ రెడ్డికి కాకుండా ఎవరికి టికెట్ కేటాయించిన అసమ్మ తినేతల అంతా కలుపుకొని జగనన్న ప్రకటించిన అభ్యర్థిని గెలిపించుకుంటామని ప్రకటించారు. దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వద్దు... జగనన్న ముద్దు... అన్న నినాదాలతో సమావేశ ప్రాంగణం హోరెత్తింది. అనంతరం ఎందుకు భోజనం నిర్వహించి కార్యకర్తలు జై జగనన్న అంటూ కార్యక్రమం ముగిం చుకుని వెళ్లడం జరిగింది. దీంతో అసమ్మతి నేతలు సమావేశంతో నల్లమాడలో చర్చి నియాంశంగా మారింది.

## ఎన్పి కుంటలో జయహో బీసీ సదస్సు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గురువారం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో బీసీలంతా ఐకమత్యంగా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, నాయకులు శ్రీరా ములు నాయుడు, వంకమద్ది నరసింహులు, విజయ్ యాదవ్, రామిరెడ్డి, దండే గంగ శేఖర్, దండే రవిశంకర్, బాలాజీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రంలో సౌకర్యాల పరిశీలన

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని రానున్న అసెంబ్లీ, పార్ల మెంట్ ఎన్నిక ల నేపథ్యంలో కే బ్యాడగెరా పోలింగ్ కేంద్రం గదుల్లో సౌకర్యాలు, మౌ లిక సదుపా యాలను గురువారం ఎం ఈ ఓ శ్రీధర్ పరిశీలిం చారు. అనంతరం ఎల్ కే పల్లి వద్రహట్టి పాఠశాలలను ఎంఈఓ తనిఖీ చేశారు. తనిఖీ లో ఉపాధ్యా యు ల హాజరు,పిల్లల హాజ రు, మధ్యన భోజనం, వర్క్ బుక్స్, టీచర్ డైరీ, లెసన్ ప్లాన్స్ లను పరిశీ



లించారు. ఆలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ఏజెన్సీకి సూచించారు. విద్యార్థులతో కలిసి సహాపంక్తి భోజనం చేసి రుచి చూసారు. విద్యార్థులకు సరళమైన సులభమైన విధానంల్లో అర్థం అయ్యేలా బోదించి విద్యాభివృద్ధికి కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# సిరివరంలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలకృష్ణ





లేపాక్షి మేజర్ న్యూస్: హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల కోసం ఆయన ఎక్కడ ఉన్న ఇంట్లో సినిమా రంగంలో అగ్ర కథానాయకుడిగా బిజీ షెడ్యూల్లో సినిమా షూటింగ్లలో బిజీగా ఉన్న, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మరోవైపు నడుపుతున్న నిరంతరం హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి దేయంగా తన వ్యక్తిగత కార్యదర్శుల ద్వారా తెలుగుదేశం నాయకుల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే సమస్య పరిష్కారం చేస్తున్నాడు. అదేవిధంగా హిందూపురం జిల్లా ఆసుపత్రికి తన సొంత నిధులతో కోట్ల రూపాయలు విలువచేసే ఆధునిక పరికరాలను అందజేయడం అయితే నేమి, నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ ఆరోగ్య రథాన్ని పల్లెకు పంపడమైతేనేమి , రెండు రూపాయలకే మధ్యాహ్న భోజనం అయితే నేమి, మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం అయితేనేమి గ్రామాలకు నిలిచిపోయిన రోడ్లను నిర్మించడం అయితే నేమి తన సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాల ను నిర్వహిస్తున్న తరుణంలో సొంత నిధులతో శుద్ధ జల వాటర్ ప్లాట్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా వేసవి సమీపిస్తున్న తరుణంలో ప్రజల శ్రేయస్సు కోసం మంచినీటి కొరత అధిగమించే విధంగా లేపాక్షి మండల పరిధిలోని సిరి వరం గ్రామంలో రూ.350000 సొంత నిధులు వెచ్చించి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గురువారం ఉదయం ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు మండల కన్వీనర్ జయప్ప, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో పూల హారాలతో శాలువాలు కప్పి, అభిమానుల జై బాలయ్య , జై తెలుగు దేశం అంటూ జై కారాలతో బాణా సంచాలను పేల్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా కోడి రంగనాథ స్వామి దేవాలయంలో విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజల సమక్షంలో వాటర్ ప్లాంట్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో వేల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టా జరిగిందన్నారు.అందులో భాగంగానే హిందూపురం నియోజకవర్గం పరిధిలో కూడా తెలుగుదేశం పార్టీ పాలనలో అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు రూపకల్పనకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. విద్య ,వైద్య రంగాల్లో అభివృద్ధి తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు హిందూపురం పట్టణంలో కూడా తాగునీటి సమస్య పరిష్కరించడానికి పలు శుద్ధ జల ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో అంబిక లక్ష్మీనారాయణ, గ్రీన్ పార్క్ నాగరాజు, కొల్లకుంట అంజనప్ప, మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,రమంజినమ్మ , సిరివారం కిష్టప్ప, మారుతి ప్రసాద్, నాగలింగారెడ్డి, అవులరెడ్డి, కోడిపల్లి ఎంపిటిసి గంగాధర్, మాజీ ఎంపీటీసీ రామచంద్ర, ఈడిగ చంద్ర , ఈడిగ రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడుపుతారా?

**- ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్ అది**

**- ఏపీ బడ్జెట్‌పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు**

రాప్తాడు, మేజర్‌న్యూస్: అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన 2023- 24 వార్షిక బడ్జెట్ ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్ గా మాజీ మంత్రి పరిటాల సునీత అభివర్ణించారు. అసలు రాష్ట్ర ఆదాయం ఎంత..దేని ద్వారా వస్తోంది.. ఖర్చులు ఎంత అన్నది కనీస స్పష్టత లేని విధంగా బడ్జెట్ ఉందన్నారు. అనంతపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన విషయం ఈ బడ్జెట్ ద్వారా మరోసారి స్పష్టంగా తెలియజేశారన్నారు. ప్రభుత్వం చేసిన రూ.9 లక్షల కోట్ల అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్లిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు ఎక్కువగా చేశారన్నారు. వ్యవసాయ రంగంలో చూపిన కేటాయింపులకు తగ్గట్టు ఖర్చులు లేకనే రైతులు పంటల సాగుకు దూరమవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు మంచి చేసే విధంగా బడ్జెట్ ఉండదు కానీ.. ధరల పెంపు.. పన్నుల భారం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు ఇలాంటివి మాత్రం కనిపిస్తాయన్నారు. డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లుగా చెబుతున్న ప్రభుత్వం ఇప్పటికే.. విద్యుత్ ఛార్జీల వడ్డనలో ఎక్కడా రాజీపడకుండా వ్యవహరిస్తోందన్నారు. వైసీపీ ఇప్పటి వరకు 7 సార్లు చార్జీలు



పెంచడమే కాకుండా.. సర్ చార్జీల పేరుతో మరింత వసూళ్లు చేస్తున్నారన్నారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోందని.. పోనీ ఆ మద్యం అయినా సరిగ్గా విక్రయిస్తున్నారా అంటే అదీ లేదన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి.. నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. వైద్యం కోసం ఎంతో చేస్తున్నామని చెప్పుకునే జగన్ సర్కార్ బడ్జెట్ లో మాత్రం ఆరోగ్య శ్రీ కి అంతంత మాత్రంగానే నిధులు ఇచ్చారన్నారు. అలాగే 35 లక్షల పొదుపు గ్రూపులకు ఈ బడ్జెట్ లో మొండిచేయి చూపారన్నారు. రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య పెంచాల్సిందిపోయి.. తగ్గించారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలను 5 లక్షల నుంచి 3 లక్షలకు కుదించడం ఏంటని సునీత ప్రశ్నించారు. చేనేతలు తీవ్ర కష్టాల్లో ఉంటే ఈ బడ్జెట్ లో వారికి కనీసం సంతృప్తి చెందే ప్రకటన చేయలేదన్నారు. సామాన్యునికి ఏమాత్రం స్వాంతన లేని విధంగా వ్యవహరిస్తున్న జగన్ సర్కార్ కు ఇదే తుది బడ్జెట్ అని సునీత అన్నారు.

# గంజాయి సాగు నిందితుడికి నాలుగు జరిమానా

**- సంవత్సరాలు కఠిన కరాగార శిక్ష,**

**- 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ ఇన్చార్జి న్యాయమూర్తి తీర్పు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పరిగి మండలం, ఎర్రగుంట గ్రామానికి చెందిన నారాయణప్ప తన పొలంలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న నేరం రుజువు కావడంతో నిందితుడికి నాలుగు సంవత్స రాల కఠిన కారగార శిక్ష, రూ. 10 వేలు జరిమానా కు ఆదేశిస్తూ 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ ఇన్చార్జి న్యాయమూర్తి మరియు ఫ్యామిలీ కోర్ట్ జడ్జి టి. హరిత గురువారం సంచలన తీర్పు చెప్పారు. గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతపురం జిల్లా టి విజయ శేఖర్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నటువంటి సీఐ అన్నపూర్ణ కు రాబడిన సమాచారం మేరకు పరిగి మండలం ఎర్రగుంట పంచాయతీ నేతల పల్లి గ్రామానికి చెందిన వై నారాయణప్ప తన వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలు పెంచుతున్నాడని అనుమానంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. గంజాయి మొక్కలు అంతర పంటగా పెంచుతు న్నట్లు గుర్తించి మడకశిర ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో 2019 సెప్టెంబర్ 14వ తేదీన కేసు నమోదు చేయడం అయినది. ఈ కేసుకు సంబంధిం చి పరిగి తాసిల్దార్ సౌభాగ్య లక్ష్మి పర్యవేక్షించారు. ఈ కేసు 2019 నుంచి ఇప్పటివరకు క్రైమ్ నెంబర్ 230/2019 కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు హాజరు పరచడం జరిగింది. కోర్టులో ఇప్పటి వరకు కేసు జరిగి అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్ట్ నందు అడిషనల్ పబ్లిక్ ప్రస్యూటర్ గోపవరం లక్ష్మీనారాయణ రెడ్డి కేసును వాదించగా ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జెస్ కోర్టు (ఎన్ డి పి ఎస్) అనంతపురం ఇంచార్జ్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జి హరిత గారు తీర్పు ఇవ్వడం జరిగింది నిందితులకు 4 గు సంవత్సరాలు జైలు శిక్ష 10, 000 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ అన్నపూర్ణ తెలిపారు.

# బడ్జెట్ అంచనాలు కొండంత... ఖర్చులు గోరంత

**- ప్రతి పథకం ఓ స్కాం - కదిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట..**

కదిరి, మేజర్ న్యూస్ : ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలు కొండంత.. ఖర్చులు గోరంత రూ.13 వేల కోట్ల రెవెన్యూ లోటును, రూ.44వేల కోట్లకు, రూ.35 వేల కోట్ల ద్రవ్య లోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అంటూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవా చేశారు. టిడిపి అధ్య క్షుడు చంద్ర బాబు ఆదేశాల మేరకు కందికుంట వెంకట ప్రసాద్ ప్రకటన విడు దల చేశారు. రాష్ట్రంలో పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అం శాలు ఏమీ లేవు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు మద్యం బాండ్లు రూ. 16,000 కోట్లు. కార్పొరేషన్ హామీలు - రూ. 1,10,603 కోట్లు, కార్పొరేషన్ తనఖాలు - రూ. 94,928 కోట్లు, డిస్కమ్ బకాయిలు - రూ. 27,284 కోట్లు కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు అని, వైసిపి హయాంలో రెట్టింపు అయ్యాయని ఆరోపిం చారు. ఏపీ అప్పులు. 2019లో టీడీపీ తీసు కున్న దానికంటే 4 రెట్ల అప్పు అప్పు లాంధ్ర ప్రదేశ్ గా ఏపీని మార్చిన జగన్ అండ్ కో నే అని ఆరోపిం చారు. వైసీపీ హయాం లో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్ గా మారిందన్నారు. విద్యుత్ ఛార్జీల వడ్డన లో ఎక్కడా రాజీపడని వైసీపీ



సర్కార్ వైసీపీ ఇప్పటి వరకు 7 సార్లు పెంచింది. సర్ చార్జీల పేరుతో మరిం తగా వడ్డింపు , విద్యార్థు లకు ఇచ్చే ట్యాబుల్లో రూ. వెయ్యి కోట్ల అవినీతి జరి గిందని ఆరోపించారు. నాడు నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ. 3 వేల కోట్లు, జగన్ అన్న విద్యా దీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధింపు, మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తోం దన్నారు. సీఎం జగన్ రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గింపు, సున్నా వడ్డీ పంట రుణాలను 5 లక్షల నుంచి 3 లక్ష లకు కుదింపు, ఆక్వా రంగాన్ని అథోపాతా ళానికి తొక్కిన బుగ్గన, యూనిట్ విద్యుత్ పై రూ. 2 వడ్డన. ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణం పేరుతో బడా కాంట్రాక్టర్లకు దోచి పెట్టినట్లు ఆరోపించారు.

# టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం

**- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుంచి నేడు తెలుగు దేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు వరకు బీసీలకు అండగా నిలబడ్డారన్ని బీసీలకు ఎప్పుడు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కలేకుర్తి గ్రామంలో జయహో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ కులాల అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. బీసీ లోన్లు ఇచ్చి ఆర్ అభివృద్ధిని ఎంతగానో తోడ్పడింది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క సబ్సిడీ రుణాల కూడా బీసీలకు కానీ ఏ కులాలకు కానీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీసీ కులాల అభివృద్ధి చెందాలంటే 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఎంతో ఆవశ్యకత ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలయిక ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, మాజీ కన్వీనర్ సుదర్శన్, నాయకులు ఆనంద్ రాజులు, వేలూరు మరియప్ప, శరభన గౌడ, జనసేన పార్టీ మండల కన్వీనర్ రవికుమార్, లోకేష్, రాయల్, నరేంద్రబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విలువైన ప్రభుత్వ స్థలాలు దోచేస్తుంటే.. అధికారులకు పట్టదా?

**-ఆక్రమణ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని తెదేపా ఆందోళన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రజా ప్రయోజనార్థం వదిలిన ప్రభుత్వ స్థలాలను, ఆలయ భూములను అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిలువునా దోచేస్తుంటే ప్రభుత్వ అధికారులకు పట్టదా అని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, నాయకులు ప్యారం కేశవానంద, మాజీ సర్పంచ్ వెంకటేశులు, కండక్టర్ తిమ్మప్ప మండిపడ్డారు. గురువారం అధికార పార్టీ నాయకులు అడ్డంగా దోచేసిన ప్రభుత్వ స్థలాల దురాక్రమణ పై సత్వర విచారణ జరిపి వాటిని తమ స్వాధీనం చేసుకోవాలని తెదేపా నాయకులు, కార్యకర్తలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 564 సర్వే నంబర్లో 4.69 ఎకరాల లేఔట్ ఏర్పాటు చేసి, ప్రజా ప్రయోజనార్థం 45 సెంట్ల స్థలాన్ని వదిలేశారని తెలిపారు. బినామీలను అడ్డం పెట్టుకొని కొందరు అధికార పార్టీ నాయకులు సదరు లే అవుట్ స్థలాన్ని సొంతం చేసుకున్నట్లు విమర్శించారు. ప్రజా ప్రయోజనార్థం వదిలిన ప్రభుత్వ స్థలం అన్న కనీస జ్ఞానం లేకుండా యదేచ్ఛగా అమాయకులకు విక్రయించి రూ కోట్ల సొమ్మును వెనకేసుకున్నారని మండిపడ్డారు. కబ్జాకు గురైన స్థలాలపై వెంటనే విచారణ జరిపి, వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెదేపా మండల కన్వీనర్ విజయ భాస్కర్ తెలిపారు. సంబంధిత వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎం. రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, శంకర సుదర్శన్, ఈడిగ వేణు గౌడ్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఈడిగ జగదీష్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ బోస్, రామకృష్ణ, వార్డు సభ్యులు రామాంజనేయులు, ప్రభాకర్, నిమ్మల ప్రసాద్, కలందర్, మణీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మెట్టు గెలుపునకు కదం తొక్కుతున్న వైసిపి కార్యకర్తలు



**-'సిద్ధం' సభకు భారీగా తరలిరావాలి**
**- మెట్టు గోవింద్ రెడ్డి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలో వైసిపి ఇన్చార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి వైసిపి కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కదం తొక్కుతున్న వైసిపి కార్యకర్తలు. రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు ప్రతి దినం ఇన్చార్జిని కలుస్తూ, పార్టీకు బలోపేతం చేస్తున్నామని ఇంచార్జ్ కు భరోసానిస్తున్నారు. అదేవిధంగా మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాయదుర్గం వైసీపీ ఇన్చార్జిమెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దయంగా పనిచేస్తున్నారని, రాష్ట్రం ప్రజలకు ప్రతి సంక్షేమ పథకాలు అందే విధంగా సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి 99శాతం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, త్వరలో జరగబోయే మరొకసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కార్యకర్తలకు మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. రాయదుర్గం అభివృద్ధి అన్ని విధాలుగా చేయడానికి నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ నెల 18వ తేదీన అనంతపురంలో జరగబోయే సిద్ధం కార్యక్రమానికి ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలని, నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ హెూలీ భాష, మాధవరెడ్డి, గోవిందరాజులు, మేకల శ్రీనివాసులు దివాకర్ శ్రీనివాస్ గోల్డ్ ఇస్మాయిల్ శ్రీ లక్ష్మీ శారదమ్మ వలి భాష, రేకులకుంట ఆనంద రెడ్డి, బజంత్రీ నాగభూషణ్, ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ ఆనంద్ రెడ్డి, బాల్ రెడ్డి, వాలంటీర్స్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తిచేయాలి - డిఎల్‌డిఓ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు బెలుగుప్ప మండలంలోని హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని డియల్‌డివో శంకర్ తెలిపారు. డిఎల్‌డిఓ గురువారం బెలుగుప్ప గ్రామ సచివాలయం మరియు గంగవరం గ్రామ సచివాలయం సందర్శించి హౌస్ సైట్ రిజిస్ట్రేషన్ ల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఒక్కొక్క గ్రామ సచివాలయం పరిధిలో కనీసం 10హౌస్ సైట్ రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాయి బ్రాహ్మణుల సమావేశం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం నాయి బ్రాహ్మణుల సమావేశం నిర్వహిస్తున్నట్లు నాయి బ్రాహ్మణుల అధ్యక్షుడు అలవకుండా శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణుల సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, బీసీ వెల్ఫేర్ అధికారి పాల్గొంటారని, ఇందుకు యాడికి, పెద్దవడుగూరు మండలాల్లో ఉన్న నాయి బ్రాహ్మణులు హాజరుకావాలని ఇందులో లేబర్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని వారన్నారు.

## రోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు సమకూర్చాలి**
**-ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ముందు సిపిఎం ఆందోళన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన బాధితుల పట్ల బాధ్యతగా చికిత్స అందించాల్సిన డాక్టర్లు రోగుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, ఆరోగ్య సిబ్బంది సైతం రోగులను తాకాలంటే నామోషీ గా అంతరం చూపుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ మండిపడ్డారు. ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయకర్త పాల్ రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం సందర్శించారు. దీంతో సిపిఎం నాయకులు రోగులు పడుతున్న ఇబ్బందులను ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయకర్త పాల్ రవికుమార్ కు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల డాక్టర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, బాధ్యతగా చికిత్స అందించడం లేదని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించడం లేదని వారు వాపోయారు. కుక్క కాటుకు తో ఆసుపత్రికి వచ్చిన బాధితులు సిరంజీ బయట పైసలు ఇచ్చి తెచ్చుకునే దుస్థితి నెలకొందని చెప్పారు. మధ్యాహ్నం 12.30 గంటలకే ఓ.పి కి విరామం పలుకుతున్నారని, ఆసుపత్రిలో రోగులు పడుతున్న ఇబ్బందులను ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులు పడుతున్న ఇబ్బందులను ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయకర్త పాల్ రవికుమార్ కు ఫిర్యాదు చేశారు. నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు, ఆరోగ్య సిబ్బందిపై విచారణ జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయకర్త సిపిఎం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, నాయకులు సీనప్ప, మురళి, వీరాంజనేయులు, వెంకటేశులు, రవికుమార్, ఎర్రి స్వామి, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా వై భద్రాజి భాధ్యతలు స్వీకరణ



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఉపకమీషనర్‌గా పదోన్నతి పొందిన వై భద్రాజి కసాపురం దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా గురువారం సాయంత్రం 5.30.గంటలకు భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యనిర్వహణాధికారి గా పనిచేయుచున్న కె.వి సాగర్ బాబు నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు కార్యనిర్వహణాధికారి గా బదిలీ పై వెళ్ళారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గా పనిచేయుచున్న వై భద్రాజి పదోన్నతి పై కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంనకు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిగా వచ్చారు.

# సింగంపల్లి తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**– రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు పర్యటించి స్థానిక సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా నాడు–నేడు పనులు, ఉపాధి హామీ, హౌసింగ్ పనులను, హాస్పిటల్, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల పనితీరు గురించి, ఇతర అన్ని పథకాలపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగపరమైన హక్కులకు విఘాతం కలగకుండా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలో మా దృష్టికి వచ్చిన సమస్యలను దశలవారీగా ఒక్కొక్కటి పరిష్కరించడం జరుగుతుందన్నారు. గిరిజనులకు ఏదైనా ఆపద, సమస్య వస్తే పరిష్కరించేందుకు కమీషన్ కృషి చేస్తుందన్నారు. అధికారులు మానవీయ కోణంలో సహృదయంతో ప్రజలకు మంచి చేయడానికి, వారి సంక్షేమానికి, జీవన ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అధికారంలోకి వచ్చాక నేరుగా 2 లక్షల 53 వేల కోట్ల రూపాయలు ప్రజల ఖాతాలకు జమ చేయడం జరిగిందని, ఇది దేశంలో ఎక్కడా జరగలేదని, అది ఒక్క జగనన్నకే సాధ్యమైందన్నారు. జగనన్న సీఎం అయ్యాక గిరిజన సంక్షేమం కోసం 20,000 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. నాడు– నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల, రూపురేఖలు మారుస్తున్నారని, 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందిస్తున్నారని, విద్య, వైద్యం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా



పాలనను ప్రజలకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామంలో కొత్తగా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నూతన ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలన్నారు. గ్రామంలో 60 లక్షల రూపాయలతో మంజూరైన ఓ హెచ్ఎస్ఆర్ ను వెంటనే గ్రౌండ్ చేసి త్వరగా నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామానికి దూరంగా ఉన్న ఎస్టీ కుటుంబాలకు త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. మంజూరు కాని కొత్త గృహ నిర్మాణాలను ప్రతిపాదించాలన్నారు. గ్రామంలో నూతన దేవాలయ నిర్మాణానికి టీటీడీ వారికి ప్రతిపాదనలు పంపించాలని పేర్కొన్నారు. గ్రామం నుంచి కూడేరు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలన్నారు. ఇప్పటికే సాగు చేస్తున్న అటవీ భూముల యందు ఎస్టీ రైతులను గుర్తించి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, తహసీల్దార్ పరమేశ్వర స్వామి, ఎంపీడీవో దశరథ రాముడు, సర్పంచ్, ఎంపీటీసీ, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని నాగిరెడ్డిపల్లి వద్దనున్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవంను ప్రిన్సిపాల్ హరిత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్య క్రమా నికి ఉమ్మడి అనంతపురం జోన్ శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏజీఎం జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ అన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని, ప్రాముఖ్యతను విద్యా ర్థులకు వివరించారు. స్వేచ్ఛకు ప్రతిరూపమై న పావురాలను విద్యా ర్థుల చేతుల మీదుగా ఎగురవేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ప్రైమరీ ఇంచార్జ్‌లు తేజస్విని, అమ్మాజాన్ , హై స్కూల్ ఇన్చార్జ్ హరి నారాయణ , వ్యాయామ ఉపాధ్యాయులు శివా,జగదీష్, ఏఓ నాగరాజు, లక్ష్మీనా రాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



# జూదరులు అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో పేకాట జూదం ఆడుతున్న 9 మందిని తన సిబ్బందితో వెళ్లి గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. పూలపల్లి కొత్త కాలనీ బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం రావడంతో ఎస్సై దాడి చేసి పూలపల్లి గ్రామానికి చెందిన 7మందితో పాటు రోళ్ళ మండలం కాకి గ్రామానికి చెందిన మరో ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.వీరి వద్ద నుంచి రూ.9430నగదు తో పాటు 3 హీరో హెూండా బైక్ ల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి త్వరలో వీరిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ వీరేష్ తెలిపారు.

# ప్రజల సహకారంతో పాఠశాల అభివృద్ధి పనులు

ముదుగుబ్బ, మేజర్ న్యూస్: విధి నిర్వహణ పట్ల నిబద్ధత, పాఠశాల అభి వృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఉపాధ్యాయుని చేస్తు న్న కృషిని గుర్తించిన గ్రామస్తులు తమ వం తు సహకారం అందిం చడంతో ఆ పాఠశాల రూప రేఖలు మారిపోయాయి. మండల పరిధిలోని బీడీ మర్రి ప్రభుత్వ పాఠశాలకు ఆరు నెలల క్రితం ప్రధానోపా ధ్యాయురాలిగా గంగాభవాని బదిలీపై



రావడం జరిగింది. పాఠశాల ఆవ రణలో పిచ్చి మొక్కలు ముళ్ళ కంపలు, గోతుల మయంగా ఉండడంతో విద్యార్థులు ఆడుకోవడానికి, మధ్యాహ్న భోజనం చేయడానికి వీలు లేకపోవడం, వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా దోమలు, దుర్వాసనలతో విద్యార్థులు పడుతు న్న ఇబ్బందులను గుర్తించిన హెచ్ఎం, విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణ శుభ్రపరచడానికి, క్రీడా మైదానం ఏర్పాటుకు తన వంతుగా సుమా రు 2000 రూపాయలు వెచ్చించడం గమనిం చిన స్థానిక గ్రామస్తులు తమ పిల్లల సౌకర్యా ర్థం ఆమె చేస్తున్న కృషిని గుర్తించి ఆమె ప్రోద్బలంతో సుమారు 30 ట్రాక్టర్ల మేర జరుగు తుంది పాఠశాల ఆవరణను చదును చేయడం జరిగింది. నివాసయోగ్యంగా లేని ఆవరణను సుందరంగా తీర్చిదిద్దడంలో కృషిచేసిన ఉపాధ్యాయిని ప్రజలు అభినందించారు. ప్రజలు, ఉపాధ్యాయిని కృషితో పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా మారడం, క్రీడా మైదానం ఏర్ప డడం జరిగింది. ప్రతి ఒక్కరూ విధినిర్వహ ణలో ఆమెను స్ఫూర్తి గా తీసుకోవాలని ప్రజలు తెలిపారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహిళలకు రక్షణ కల్పించడంలో వైఫల్యాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి ఆధ్వర్యంలో గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ఎన్ని చట్టాలు ఉన్నా మహిళలరక్షణ విషయంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు రక్షణగా నేనున్నానని చెప్పుకునే పాలకులు అధికారం వచ్చాక ఏమి జరిగిన పట్టించుకోవడం లేదనివిమర్శించారు. మహిళలను ఓటు బ్యాంకుగ మాత్రమే చూస్తున్నారని, నిర్భయ, దిశా చట్టం అంటూ చట్టాలపై ప్రచారం చేసుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఆచట్టాలు అమలుచేయడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్లమెంట్లో తీర్మానం చేసిన చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ ఇప్పటినుండి ప్రతి ఎన్నికలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్ష శిబిరంలో మహిళ నాయకురాలు హుస్సేన్బి , లక్ష్మీదేవి, కృష్ణవేణి , ఈశ్వరమ్మ, జయమ్మ, కవిత , వరళమ్మ, విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివరంపేట ఆంజనేయులు,ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త సామ్రాట్ కేబి మధు, బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, శ్రీరాములు, ఎంఎస్పి సీనియర్ నాయకులు నిసార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# గెలుపే ధ్యేయంగా పని చేయండి

**– జయహో బీసీ సదస్సులో పార్టీ పరిశీలకుడు వహిద్ హుస్సేన్ పిలుపు**

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ నందు గురువారం కదిరి తెదేపా ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశానుసారం నిర్వహించిన జయహో బిసి సదస్సుకు పార్టీ పరిశీలకుడు వహిద్ హుస్సేన్ ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 70 రోజులు అపర్ణిశ లు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపిద్దామని ఆ పార్టీ పరిశీలకుడు వహిద్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని నడిబొడ్డున పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ పార్టీ జెండాలు చేత పట్టు కొని ప్రధాన రహదారి గుండా ఫంక్షన్ హాల్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనం తరం బీసీ సదస్సులో పార్టీ పరిశీలకుడు వహిద్ హుస్సేన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ పరిశీలకుడు వహిద్ హుస్సేన్ మాట్లాడు తూ మన నాయకుడు అయిన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం అహర్ని శలు కష్టపడు తున్నా డని, భావితరాల మన పిల్లలకు ఉజ్వల భవి ష్యత్తును అందించా లంటే 70 రోజులు బాగా కష్టపడినట్ల యి తే ఆ తర్వాత మంచి రోజులు వస్తాయని కార్యకర్తలకు సూచిం చారు. కావున కార్యక ర్తలందరూ గ్రామస్థా యిలో పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కోరారు. ఒక్క అవకా శమని ప్రజలు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేశాడని నాయకులు విమర్శిం చారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిందిగా కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో బీసీ సంఘం నాయ కుడు సోంపాల్యం



నాగభూషణ్ మాట్లా డుతూ బీసీల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని తెలియజేశా రు. అట్టడుగున్న బీసీ వర్గాల అభ్యున్నతి కోసమే స్వర్గీయ నందమూరి తారక రామా రావు తెలుగుదే శం పార్టీని స్థాపించిన ట్లు తెలిపారు. కావున బిసిలందరూ ఏకతా టిపై నిలబడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ సదస్సు ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సదస్సులో మండల కన్వీనర్ కొండయ్య, తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురా లు పర్వీన్ భాను, నాయకులు బంగారు కృష్ణమూర్తి, శివ ప్రసాద్ నాయుడు, బండారు మనోహర్ నాయుడు, సర్పం చులు శివపనా యుడు, సిద్ధారెడ్డి, చంద్ర,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేంద్ర యాదవ్ , ఆంజనే యులు, నాగరా జు, నరసింహులు, మండల నాయకులు అక్రమ్ భాష, సిద్ధారెడ్డి, శ్రీరాములు, కేశవరెడ్డి, రాము, గంగాధర్ ,మాజీ ఎంపీపీ గంగరాజు, మాజీ సర్పంచ్ ప్రసాద్, బాబ్జామ్, డైమండ్ ఇర్ఫాన్, ఆనంద్, రమే ష్, అంజి నాయక్, పవన్ కుమార్, మోహన, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరకొర డీఎస్సీ పోస్టులతో నిరుద్యోగులను మోసం చేస్తారా?

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 6,100 పోస్టులకు మెగా డీఎస్సీ పేరుతో నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులు దగా చేసిందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ ధ్వజమెత్తారు. గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని,. ఇది మెగా డీఎస్సీ కాదు దగాడిఎస్సి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు తన పాదయాత్రలో భాగంగా 2019లో 23 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పి తన అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల తర్వాత ఎన్నికల వ్యూహంలో భాగంగా డీఎస్సీ నిరుద్యోగులను నట్టేట ముంచాడు – కేవలం 6,100 పోస్టులే విడుదల చేయడం డీఎస్సీ పోస్టులలో అనంతపురం జిల్లా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.



# ప్రతి రైతుకు రూ.2 లక్షలు రుణమాఫీ ప్రకటించాలి

## – అనంత కలెక్టరేట్ ఎదుట ధర్నాలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జల ఈశ్వరయ్య

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాయాంలోనే రైతుల ఆత్మహత్యలు అధికమయ్యాయని, కరువు కొరలో చిక్కుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రకటించి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జల ఈశ్వరయ్య ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం జిల్లారైతాంగ సమస్యలపై సిపిఐ, రైతు సంఘం నాయకులు గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున అధ్యక్షతన వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా సంగమేశ్వర సర్కిల్ నుండి ఎద్దుల బండ్లపైన రైతులు ఉరితాళ్లకు వ్రేలాడి ఆత్మహత్యలు చేసుకున్నట్లు, మరికొందరు రైతులు తమ కుటుంబాలతోసహా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళిపోతున్నట్లు ర్యాలీ ప్రదర్శనలు చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య హాజరుకాగా జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెన్నప్పయాదవ్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కోశాధికారి బండి రామకృష్ణ,సహాయ కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు. గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ కరవు,తుఫాను బారిన పడిన రైతులకు పంట రుణమాఫీ రెండు లక్షల పైగా ఉన్న వారికి రద్దు చేయాలని వారు పేర్కొన్నారు. రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విప్పలమైందని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో రైతుల సమస్యల పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు.రాయలసీమలో ఎక్కడ పడితే అక్కడ బుగ్గపడి నీరు అందుబాటులోకి వస్తోందని అసెంబ్లీలో సాక్షాత్తు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అబద్దాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఆయన ఇంటి పేరు సార్థకత చేసుకున్నాడు అన్నారు.11 లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొని వచ్చి ప్రజలపై భారం రుద్దుతూ ఎండనక వాననక రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే వారిని ఆదుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.



జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ. ఈనెల నాలుగో తేదీ నుంచి అన్ని జిల్లాలలోనూ రైతు సమస్యల పైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన పంట నష్టాలకు ఆర్థికంగా చితికిపోయిన అన్నదాత లను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మ రించిందని మండిపడ్డారు. అనంత పురం జిల్లాను శాశ్వత కరువు నివా రణ చర్యలు చేపట్టాలని వెంటనే పంట నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భయపడి అనేక మంది రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్ మాట్లాడుతూ కరవు రైతుల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పం దించాలని లేనిపక్షంలో రైతుల మమే కంతో వైసీపీ ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చ రించారు. అనంతరం డిఆర్వో రామకృష్ణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దవడుగూరు వెంకటరాముడు, గుంతకల్ రామాంజనేయులు, రాప్తాడు నియోజకవర్గం రైతు సంఘం వెంకట్ స్వామి, ఆత్మకూర్ రైతు సంఘం నాయకులు సనప నీళ్లపాళ్ల రామకృష్ణ, ఉరవకొండ గోపాల్, మనోహర్, కార్యదర్శులు నారాయణ స్వామి, వెం కట్ నారాయణ, లలితమ్మ, రమణ పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం పిహెచ్ పిఎస్ పోరాటం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి (పి హెచ్ పి ఎస్) ఏడవ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నగరంలోని అలేఖ్య ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మన్నేపాకుల మాధవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారూ. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి కిష్టప్ప పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని ఓటు అనే ఆయుధం ద్వారా రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ,బీసీ చెందిన కులాలలో బలమైన వారిని రాజకీయంగా ముందుకు తీసుకుని వెళ్లి అలాంటి వారిని చట్టసభల్లో స్థానం కల్పించే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన్నెపాకుల మాధవ్ కు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి, జిల్లా సలహాదారులు జిల్లా కన్వీనర్ రామాంజనేయులు, నగర అధ్యక్షులు నరసింహులు, నగర గౌరవ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి ,నగర ప్రధాన కార్యదర్శి జగదీష్ నాయుడు నగర జాయింట్ సెక్రెటరీ భాష రాప్తాడు ఇన్చార్జ్ నల్లప్ప పిహెచ్‌ఏ నాయకులకు ,కార్యకర్తల కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏడవ వార్షికోత్సవ కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ మధు సామ్రాట్, పిఆర్ఎస్ఎస్




శ్రీరాములు, జన సంఘం కుల్లాయప్ప, ఐఎంఎం మహబూబ్ బాషా , సాకే హరి, ఎం. ఎం. డి .ఇమామ్, ఫైట్ ఫ్రమ్ రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఆర్కె .రాజు, ముక్కోటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ దంపెట్ల శివ, డాక్టర్ కుల్లాయప్ప, యాంకర్ తరిమెల రాజు, ఎస్సీ మానిటరింగ్ కమిటీ బాల పెద్దన్న ,మాల మహానాడు గద్దం ముత్యాలన్న రామాంజి డాక్టర్ సుధాకర్ వినోద్ కుమార్ సోము ఎర్రి స్వామి రుద్ర జావీద్ భాష శర్మాసు జిఎం మురళీకృష్ణ తాడపత్రి అధ్యక్షులు నరేష్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ సహాయ కార్యదర్శి రామచందర్ ఇంద్ర మారెప్ప రాంపులయ్య, కెపి రాజు, శ్రీనివాసులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు, ప్రజాసేన హక్కుల పోరాట సమితి కార్యకర్తలు, సభ్యులు ఇందులో 250 మంది పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా ట్రాక్టర్లలో ఇసుక తరలింపు

## పట్టించుకోని అధికారులు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం మండలంలో గత కొద్ది నెలలుగా ట్రాక్టర్ల సహాయం తో యథేచ్ఛగా ఇసుకను ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం, అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. రాయదుర్గం గుమ్మగట్ట ప్రాంతాలలో పారే వాగుల నుంచి ఇసుకను యంత్రాల సాయంతో తీస్తూ ట్రాక్టర్ల సహాయంతో పట్టపగలే రాయదుర్గం, డి హీరేహాల్ బళ్లారి ప్రాంతాలకు దర్జాగా అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారుల కళ్లముందే ఇసుక తరలిపోతున్నా ఎందుకు పట్టించుకోవడంలేదన్న వాదనలు సర్వత్రా వినిపిస్తున్నా యి. అధికారుల అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నామని కొందరు అక్రమార్కులు బహిరంగంగా చర్చించడం విశేషం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా, భూగర్భ



జలాలు అడుగంటకుండా చూడవలసిన బాధ్యత జిల్లా ఉన్నతాధికారులపై ఉంది.

# మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : 'మత్తు పదార్థాలను నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని స్థాపించేలా ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఏపీ జమాఅతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉద్యమం చేపట్టినట్టు అనంతపురం జిల్లా అధ్యక్షులు రఫీ తెలిపారు. గురువారం జమాఅతే ఇస్లామీ హింద్ జిల్లా కార్యాలయంలో ఉద్యమానికి సంబంధించిన పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వారి కుటుంబాలు, జీవితాలే నాశనమవుతాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించి ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర అధ్యక్షులు నవాజ్ అహ్మద్.' సభ్యులు యాసీర్, ముజఫర్, జీలాన్, హాజీపీరా, కార్యకర్తలు ఎజాజ్. ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్ రెండవ రోజు కొనసాగింది. గురువారం హనుమాన్ సర్కిల్ లో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసివేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. తిరిగి అన్న



క్యాంటీన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తమ శక్తి మేరకు ప్రతిరోజు పేదవారి కడుపు నింపే పనిలో భాగంగా ఈ క్యాంటీన్ ను ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వమే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తుందన్నారు. ఎన్నికలు ముగిసే వరకు తాము ఈ అన్న క్యాంటీన్ ను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్ నాయుడు, సయ్యద్ భాష, కోవెలగుట్టపల్లి ఆంజనేయులు, లింగప్ప చౌదరి, ఆరవ వార్డు ఇన్చార్జ్ బేకరీ నాయుడు, వెంకటరాముడు, నారాయణస్వామి, జనసేన జిల్లా నాయకుడు డాక్టర్ తిరుపతేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు జయహో బిసి సమావేశం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ అదేశాలు మేరకు నేడు మండల కేంద్రములోని గీతామందిరంలో జయహో బిసి సమావేశం నిర్వహిస్తున్నట్లు టీడిపి నాయకులు తెలిపారు. ముఖ్య అతిథిగా కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తో పాటు జిల్లా నాయకులు విచ్చేస్తు న్నారని, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్య కర్తలు, టీడిపి కుటుం బ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కన్వీనర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన టిడిపి నాయకులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా అని బాలకృష్ణకు పుష్ప గుచ్చం అందజేశారు. రానున్న ఎన్నికల్లో పుట్టపర్తి నియోజ కవర్గం ప్రచారం చేయాలని టిడిపి నాయకు లు ఎమ్మెల్యే



బాలకృష్ణ కోరారు. కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు రైతు సోషల్ మీడి యా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజ నేయులు, గొర్ల శంకరయ్య, సాదిక్, సురేష్, శాన్వాజ్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# తాలూకా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఏర్పాటు

మడకశిర మేజర్ న్యూస్ : వివిధ శాఖలలో తాలుకా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి నేతృత్వంలో గురువారం పట్టణం లో మడకశిర తాలుకా స్థాయి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.ఇందులో భాగంగా పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి భవనంలో ఎన్నికల అధికారి నారాయణ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి గోవిందప్ప, ఎన్నికల పరిశీలకులు అబ్దుల్ ఖాదర్ నేతృతంలో ప్రభుత్వ ఉద్యోగులు కలిసి కట్టుగా అధిఖ సంఖ్యలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈనేపత్యం లోనే నూతన కమిటీ తాలుకా అధ్యక్షుడిగా బూత్ గౌడ్, సెక్రటరీగా రాంప్రసాద్ లతో పాటు కమిటీ సభ్యులను ఎంపిక చేసుకు న్నారు.నూతనంగా ఎంపికైన తాలుక కమిటీ ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు దీర్ఘకాలికంగాఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీఉద్యోగులందరూ సంఘటితంగా అన్ని విషయాలను కలిసి చర్చించుకుని పరిష్కరిం చుకోవాలని కోరుతూ, నూతన సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగు లందరికీ అందాల్సిన పెండింగ్ డిఏ బకాయిలను, ఐ ఆర్ పునారా లోచించి ప్రభుత్వం ప్రకటిం చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## హ్యాపీ ఈవెంట్స్ అధినేత సోదరి నిశ్చితార్థానికి ప్రముఖులకు ఆహ్వానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: హ్యాపీ ఈవెంట్స్ అధినేత యశ్వంత్ సోదరి నిశ్చితార్థ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు హాజరు కానున్నారు. ఈనెల 10వ తేదీన శనివారం సాయంత్రం తాడపత్రి దివాకర్ మున్సిపల్ ఆడిటోరియంలో అంగరంగ వైభవంగా సంజీవ నాయుడు, శశికళ దంపతుల కుమార్తె సుజిత నాయుడు నిశ్చితార్థ మహోత్సవం జరగనుంది. నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు పలువురు సినీ ప్రముఖులు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు హాజరు కానున్నారు. అందులో భాగంగా గురువారం హ్యాపీ ఈవెంట్స్ అధినేత యశ్వంత్ అనంతపురం నగరంలో పలువురు రాజకీయ నాయకులు, జిల్లాస్థాయి అధికారులను కలిసి నిశ్చితార్థ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించారు.

## బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రజా వ్యతిరేక వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో బటన్ నొక్కి జగన్ ను ఇంటికి పంపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత హెచ్చరించారు. గురువారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 25వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ హమాలీ కాలనీలో పర్యటించి మహిళలతో మమేకమయ్యి ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. శ్రీలత మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరంచేసి బటన్లు నొక్కడమే అభివృద్ధి అనుకుంటున్నాడని ఈ విధానం వల్ల రాష్ట్రంలో ప్రతి వస్తువు ధర పెరిగి రాష్ట్రంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడి మధ్యతరగతి ప్రజలు బ్రతుకులు వెళ్ళదీసేదే చాలా కష్టంగా ఉందని... అది కాకుండా జగన్ రెడ్డి నొక్కే బటన్ డబ్బులు సరైన పద్దతిలో లబ్ధిదారులకు పడడం లేదని... మేము అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో మహిళలతో మాటామంతి కార్యక్రమం ద్వారా మహిళలని సమస్యలు అడుగుతుంటే ప్రతి ఒక్కరూ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో జరగాలంటే జనసేన టిడిపి పార్టీలకు ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సిద్ధం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వంలోకి విలీనం చేసుకుంటామని చెప్పి హామీ ఇచ్చి నేటికి ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం దారుణమని టి.ఎన్.టి.యు.సి అనంతపురం జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు మండిపడ్డారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల లక్ష్మి నరసింహులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట నిలుపుకోలేక పోయారని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేరు కాదు అని వారిని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వంలోకి లాగేస్తామని చొప్పి ఓట్లు దండుకుని మోసం చేయడం దుర్మార్గం అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్రంలో రెండు లక్షల కుటుంబాలు ఉన్నాయని,వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆప్కాస్ తెచ్చి అవస్థలు తెచ్చిందన్నారు. మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగిపై దాడిని ఖండించిన పైపల్లి గంగాధర్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల పరిధిలో లోచర్ల సచివాలయంలో ఆర్ఐ కుంచపు దుర్గేష్ పై వైసీపీ నాయకుడు నారాయణస్వామి దాడి చేయడం దుర్మార్గమన్నారు , ఈ ప్రభుత్వంలో ప్రజలకే కాదు అధికారులకు కూడా రక్షణ లేకుండా పోయింది మొన్నటి రోజున విశాఖపట్నంలో తహసిల్దార్ను చంపడం నిన్నటి రోజున ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసులను పొట్టన పెట్టుకున్న సంగతి మరవకముందే ఆర్ఐ పై దాడి చేయడం హేమమైన చర్య ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో ఎవరికి రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు, ఇటువంటి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, ప్రజానీకం, స్వేచ్ఛగా ఉండాలంటే వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలియజేశారు.

## టీడీపీ నాయకుడి మృతికి నివాళులు..

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం హొట్టే బేట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు క్లస్టర్ ఇంచార్జ్ భరత్ తమ్ముడు నరేష్ అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప బౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ మెంబర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.